




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 23 | సంచిక : 57 | ది.5-5-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


# చంద్రబాబు మాటలు నమ్మొద్దు : సీఎం జగన్

**● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ఎన్నికల అస్త్రంగా ఉపయోగిస్తున్న విపక్షాలు ● ప్రతి సభలోనూ ఈ చట్టంపై వివరణ ఇస్తున్న సీఎం జగన్ ● ఇవాళ హిందూపురం సభలోనూ ఈ చట్టం ప్రస్తావన ● ప్రజలకు వారి భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే ఈ చట్టం ఉద్దేశమని సీఎం వెల్లడి**



**హిందూపురం,మే 4 (వార్తాప్రభ) :** ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. టీడీపీ, జనసేన వంటి పార్టీలు ఈ చట్టాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకుంటుండగా, సీఎం జగన్ ప్రతి సభలోనూ ఈ చట్టంపై వివరణ ఇస్తున్నారు. ఇవాళ హిందూపురంలో నిర్వహించిన వైసీపీ ఎన్నికల ప్రచార సభలోనూ సీఎం జగన్ ఈ చట్టం గురించి వివరించారు. భూమి మీద సొంతదారుకు సంపూర్ణ హక్కులు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశమని స్పష్టం చేశారు. ముమ్మందు రోజుల్లో ఈ చట్టం ఒక గొప్ప సంస్కరణ అవుతుందని అన్నారు. భూ వివాదాల వల్ల ఇప్పటివరకు రైతులు, ప్రజలు, అధికారులు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొందని, కానీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో అలాంటి సమస్య ఉండదని సీఎం జగన్ పేర్కొన్నారు. ఇప్పుడు చేస్తున్న సర్వే పూర్తయితే, భూములపై ఎలాంటి వివాదం ఉండబోదని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. ఈ చట్టం ద్వారా ఇచ్చే ల్యాండ్ టైటిల్ కు బీమా కూడా ఉంటుందని వెల్లడించారు. ఈ చట్టం ప్రకారం... రైతులు, భూ యజమానుల తరపున ప్రభుత్వం పూచీకత్తుగా నిలబడుతుందని, ప్రజల పక్షాన నిలుస్తుందని అన్నారు. అయితే, ఇదంతా సాధ్యమవ్వాలంటే మొదట భూ సర్వే పూర్తి కావాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఎప్పుడో బ్రిటీష్ పాలన కాలంలో భూ సర్వే జరిగిందని, ఇప్పుడు మీ బిడ్డ హయాంలో సమగ్ర భూ సర్వే జరుగుతోందని వివరించారు. భూములకు సరిహద్దు రాళ్లు వేస్తున్నామని, ఆ వివరాలను అప్ డేట్ చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 17 వేల రెవెన్యూ గ్రామాలు ఉంటే, 6 వేల గ్రామాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. రానున్న రోజుల్లో మిగతా గ్రామాల్లోనూ సర్వే నిర్వహించి రైతులకు పదిలంగా హక్కు పత్రాలు అందిస్తామని తెలిపారు. ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇవ్వకుండా జిరాక్స్ కాపీలు ఇస్తారంటూ విపక్షాలు చేస్తున్న ప్రచారంపైనా సీఎం జగన్ స్పందించారు. ఇది పూర్తిగా అవాస్తవం అని ఖండించారు. దేశవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల విధానంలో కార్డ్ ప్రైమ్-2 సాఫ్ట్ వేర్ అమలు జరుగుతోందని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి పూర్తిస్థాయి డాక్యుమెంట్లను సొంతదార్లకు అప్పగిస్తున్నామని, చంద్రబాబు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు.

**బాలకృష్ణ ఇలాకాలో చంద్రబాబుపై విరుచుకుపడ్డ జగన్**

ఇచ్చిన అన్ని హామీలను ఈ 59 నెలల పాలనలో పూర్తి చేశామని సీఎం జగన్ అన్నారు. అన్ని హామీలను నెరవేర్చిన మీ బిడ్డ మీ ఆశీస్సుల కోసం మరోసారి మీ ముందుకు వచ్చాడని చెప్పారు. హిందూపురంలో నిర్వహించిన ప్రచార భేరిలో ప్రసంగిస్తూ

- 8లో

# ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఎక్కువ తలదూర్చను: రేవంత్ రెడ్డి

**● ఎవరితోనైనా పెట్టుకోవచ్చు కానీ ఖమ్మం జిల్లావాళ్లతో పెట్టుకోవద్దని సరదాగా భట్టివిక్రమార్కతో అంటుంటానన్న సీఎం ● ఉపముఖ్యమంత్రిపై ప్రశంసలు కురిపించిన సీఎం**



**ఖమ్మం జిల్లా,మే 4 (వార్తాప్రభ) :** ఖమ్మం జిల్లా వారికి పట్టుదల, చైతన్యం ఎక్కువని, అనుకున్నదాని కోసం ఎంతదూరమైనా వెళతారని, అందుకే తాను ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఎక్కువగా తలదూర్చనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం ఖమ్మంలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా ప్రజలపై, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కపై ప్రశంసలు కురిపించారు. 'ఉమ్మడి ఖమ్మం జిల్లా పోరాటం, చైతన్యం, పట్టుదల మిగతా తెలంగాణ ప్రాంతానికి ఆదర్శం. మా మిత్రుడు భట్టివిక్రమార్క గారితో అప్పుడప్పుడు నవ్వుతూ అంటుంటా... అయ్యా నాయనా ఎవరితోనైనా పెట్టుకోవచ్చు గానీ మీ ఖమ్మం జిల్లా వాళ్లతో పెట్టుకోవద్దు అంటుంటాను. ఎందుకంటే, మీరు అనుకున్నదాని కోసం ఎంత దూరమైనా వెళ్లి కొట్లాడుతారు. అందుకే నేను ఎప్పుడు కూడా ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఎక్కువ తలదూర్చకుండా దగ్గరగా ఉన్నట్లుగా ఉండి దూరం నుంచే నమస్కారం పెడుతుంటా' అని ముఖ్యమంత్రి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కూడా ఢిల్లీ పెద్దలు ఓ మాట చెప్పారని, ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లో 22 జిల్లాలకు మాత్రమే ముఖ్యమంత్రివని, ఖమ్మం జిల్లాలో మాత్రం ప్రతి కార్యకర్త ఒక ముఖ్యమంత్రిగా ఉంటాడని, వారి సమస్యలపై వారే కొట్లాడుకుంటారని, వారికి వారే నాయకత్వం వహించుకుంటారని, వారికి వారే పార్టీని గెలిపించుకుంటారని నాడు చెప్పారన్నారు. మనం వారికి సహకరించాలి తప్ప ఎక్కువగా కలుగజేసుకోవద్దని నాడు వైఎస్‌కు ఢిల్లీ పెద్దలు చెప్పిన విషయాన్ని తాను కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఢిల్లీ పెద్దలు అహ్మద్ పటేల్ చెప్పారన్నారు. 'ఖమ్మం జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది. గొప్ప పోరాటపటిమ ఉంది. ఏ చైతన్యమైనా... ఏ రైతుకూలీ సమస్యపై పోరాటమైనా... రైతుల హక్కుల మీద, కార్మికుల హక్కుల మీద... ప్రపంచానికే ముందు నిలబడి ఈ ఖమ్మం జిల్లా కొట్లాడుతుంది. ఆనాడు 1969లో తెలంగాణ ఉద్యమం పాల్వంచ నుంచి ప్రారంభమైంది. ఆనాడు మీ బిడ్డ రవీంద్రనాథ్ మొట్టమొదట తెలంగాణ ఉద్యమం కోసం పునాది వేసి... జైతెలంగాణ నినాదాన్ని ప్రపంచానికి వినిపించిన ప్రాంతం పాల్వంచ... ఖమ్మం జిల్లాది. మీరు ఇచ్చిన స్ఫూర్తి, మీరు చేసిన పోరాటం వల్ల తెలంగాణ ఏర్పడింద'ని ఖమ్మం ప్రజలపై ప్రశంసలు కురిపించారు.

**భట్టివిక్రమార్కపై ప్రశంసలు..** ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కపై రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని మనకు అప్పగిస్తే భట్టివిక్రమార్క గట్టోడు కాబట్టి నిధులు సర్దుతున్నారన్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నట్లు చెప్పారు.

# ఐదేళ్ల అరాచకానికి మరో పదిరోజుల్లో ఫుల్ స్టాప్

**● దోపిడీదారులు, భూ కబ్జాకోరుల ముఠా నాయకుడు జగన్ రెడ్డి ● ఫ్యాన్‌ని చిత్తు చేసి చెత్త ప్రభుత్వాన్ని చెత్త బుట్టలో పడేద్దాం ● కుట్ర దారుల నుండి ప్రజల్ని రక్షించేందుకే కూటమిగా వస్తున్నాం ● ప్రజల భూములపై హక్కుల్ని కూడా వారికి లేకుండా చేస్తున్నాడు ● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూముల్నీ కబ్జా చేసే కుట్ర చేశాడు ● దోపిడీ కొనసాగదనే భయంతో పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడు ● కాలు కదిపినా కప్పం కట్టమనే వ్యక్తి నూజివీడు ఎమ్మెల్యే ● చింతలపూడి లిఫ్ట్ పూర్తి చేస్తా.. నూజివీడు మామిడి తీపి ప్రపంచానికి చాటిచెబుతా ● నూజివీడు ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు**

**నూజివీడు,కృష్ణజ్యోతి :** మరో తొమ్మిది రోజుల్లో జరిగే పోలింగు నాడు జగన్ రెడ్డి అరాచకాన్ని, అహంకారాన్ని అణచి వేసేందుకు సిద్ధమా అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఇక్కడి ఊపు చూస్తున్నా, ప్రజల జోష్ చూస్తున్నా కూటమి గెలుపు కళ్ల ముందు కనిపిస్తోందన్నారు. ఐదు సంవత్సరాల అరాచకానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు ముందుకు రావాలి. ఐదేళ్లలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా? ఉద్యోగాలు వచ్చాయా? రైతులకు గిట్టుబాటు ధరలు దక్కుతున్నాయా? నిత్యావసర వస్తువుల ధరలు ఎలా పెరిగాయో గమనించారా? అన్నారు. జగన్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి. కానీ, చేతలు మాత్రం గడప కూడా దాటవు. అహంకారి, మోసకారి, సైకో, విధ్వంసకారుడు, దోపిడీదారుల ముఠా నాయకుడు ఈ జగన్ రెడ్డి. రాష్ట్రంలోని ప్రజల సంపదంతా అతని దగ్గరే ఉండాలనే యింత ఈ జగన్ రెడ్డి. వేసే చిల్లరతో ప్రజలంతా సరిపెట్టుకోవాలనేలా వ్యవహరిస్తున్నాడు. 13వ తేదీన ఫ్యాన్‌ని చిత్తు చిత్తుగా చితక్కొట్టి చెత్తబుట్టలో పడేయాలి. రాతియుగం పోవాలి.. స్వర్ణయుగం రావాలంటే కూటమి అధికారంలోకి రావాలి. నా తెలుగుదేశం కుటుంబ సభ్యులు, జనసైనికులు, బీజేపీ నాయకులు ప్రజల కోసం నిలుస్తున్నారు. మనం కూటమిగా ఈ కుట్రదారుల అరాచకాల్ని కూల్చివేసేందుకు పని చేయాలి. ప్రజల భూములకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలపై ఈ జగన్ రెడ్డి ఫోటో ఏంటి? మన భూములపై ఈ జగన్ రెడ్డి పేరేంటి? అదేమన్నా అతని తాత ఇచ్చాడా? ఇలాంటి చెత్త నిర్ణయాలను చెత్తలో పడేసే రోజులు మరో పది రోజుల్లో రాబోతున్నాయి. పేదలకు ఉండే సెంటు బూమిపై కూడా ఈ జగన్ రెడ్డి పేరుతో పెట్టుకుంటాడంట. ల్యాండ్ టైటిలింగ్ అని తెచ్చాడు. భవిష్యత్తులో ఎలాంటి భూ రికార్డులు మీ దగ్గర ఉండవు. అడంగల్ లేదు. పట్టా పాస్ పుస్తకాలు లేవు. మొత్తం తన దగ్గర పెట్టుకుని జిరాక్సు ఇస్తాడంట. దాంతో ఏం చేసుకోవాలి.



ప్రజల ఆస్తి పేపర్లు నీ దగ్గర పెట్టుకుని జిరాక్సు యజమానులకిస్తారా? అమెరికాలో ఉండే క్రిటికల్ రివర్ టెక్నాలజీ అనే కంపెనీ మీ రికార్డులన్నీ మెయింటెయిన్ చేస్తుందంటున్నాడు. ఆ కంపెనీ మీ రికార్డు మార్చేస్తే పరిస్థితి ఏంటి? నవంబర్ 1, 2023 నుండి చట్టం అమల్లోకి తెచ్చాడు. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి అని ఒకరిని పెడతాడంట. మీ భూమిపై ఒక బినామీ రికార్డులు మార్చేస్తే ఇక వారిదేనంట ఆ భూమి. ఇలాంటి దుర్మార్గమైన చట్టాలను ఎప్పుడైనా చూశామా? ప్రజలకు చెందిన భూమిపై కన్నేసి, మొత్తాన్ని కబ్జా చేసేందుకు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాడు. తండ్రులు, తాతల నుండి వచ్చిన భూముల పత్రాలపై అతనికేంటి హక్కు? అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజల ఆస్తులపై హక్కులు రాయించుకుంటావా? అందుకే ప్రజలంతా అంటున్నారు.. హలో ఏపీ బైబై వైసీపీ. ఇలాంటి నల్ల నల్ల చట్టాన్ని చిత్తు చేయాల్సిన అవసరం వచ్చింది. ఈ నూజివీడు సాక్షిగా చెబుతున్నా. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై

- 8లో

# వైసీపీకి ఓటు వేస్తే.. మీ ఆస్తులు గాల్లో దీపమే : పవన్ కళ్యాణ్

**● పవన్ కళ్యాణ్‌కు రోడ్ షోకి విశేష స్పందన.. ● నాకు కొడాలి నాని తిట్టాలనీ ఏమీ లేదు.. కానీ.. ! ● నేతల బూతులకు పన్ను వేస్తే నిధుల కొరత ఉండదు..**







**గుడివాడ,మే 4 (వార్తాప్రభ) :** జగన్ డబుల్ డి (దాడులు, దోపిడీలు) ప్రభుత్వమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. దాడులు, దోపిడీలు, బూతులు తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడివాడలో పవన్‌కాల్యాణ్ రోడ్డు షో, నిర్వహించి స్థానిక నెహ్రూచౌక్‌లో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కాల్యాణ్ మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల ఆస్తులు కాజేయాలని వైకాపా నేతలు చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తమ ఆస్తులు కాపాడుకోవాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావాలన్నారు. "ఎన్టీఆర్ పై ఉన్నట్లు ప్రేమ ఉన్నట్లు జిల్లాకు పేరు పెట్టి హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు తీసేశారు. అప్పటికే యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఉన్నప్పుడు దాన్ని తీసేయాల్సిన అవసరమేంటి? అదేనా ఆయనకు మీరిచ్చే గౌరవం? తెలుగు ప్రజలకు ఉనికిని తెచ్చిన గొప్ప వ్యక్తి. వైఎస్ రాజశేఖర్రెడ్డిని తగ్గించడం లేదు. కానీ.. ఆయన కంటే ముందు చాలా మంది మహానుభావులు వచ్చారు. పవన్ కల్యాణ్.. ఎన్టీఆర్, ఎంజీఆర్ మాదిరిగా రాజకీయాల్లో అందరికీ అవ్వదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఇంట్లో ఉన్నవాళ్లను కూడా వైకాపా నేతలు వ్యక్తిగతంగా దూషిస్తున్నారు. జనసేన సభ కోసం స్థలమిచ్చిన రైతుల ఇళ్లు కూల్చారు. 30 కేసులు నమోదైన జగన్ బెయిల్పై ఉన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. ఇది సరైన విధానం కాదని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగు కోసం వచ్చాను అన్నారు. రోడ్ల గోతులు.. అడిగితే ఎమ్మెల్యేలు బూతులు అంటూ సెటైర్లు వేశారు.. టీడీపీతో విబేధాలు ఉన్నప్పటికీ.. ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టించటం బాధించిందన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. నోరు పారేసుకునే ఎమ్మెల్యే నోరు కట్టడి చేయాలంటే కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాముని గెలిపించాలి. అధికార పీఠం మనదే.. వైకాపా అవినీతి కోటను బద్దలు కొడదాం" అని పవన్ పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ పర్యటనలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జనసేన, టిడిపి నాయకులు, మండల పార్టీల అధ్యక్షులు గుడివాడ నియోజకవర్గ పరిధిలోని జనసేన, టిడిపి పార్టీల నాయకులు, వేలాదిగా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

**కొడాలి నాని ని తిట్టాలనీ నాకేమీ వ్యక్తిగత ద్వేషం లేదు.. :** మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొడాలి నానిపై హాట్ కామెంట్లు చేశారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సభలో మాట్లాడుతూ.. కొడాలి నానిని తిట్టాలని నాకు ఏమీ లేదు అన్నారు.. నాకు వ్యక్తిగతంగా కొడాలి నానితో ఏ శత్రుత్వం లేదన్నారు.. అయితే, వంగవీటి రాధా వివాహంలో కొడాలి నాని కనపడితే కలిశాను అని గుర్తుచేసుకున్నారు.. కానీ, కొడాలి నాని నోరు పారేసుకునే ఎమ్మెల్యే అని విమర్శించారు.. నాని నోరు కట్టడి చేయాలి అంటే రాముని గెలిపించాలని గుడివాడ ప్రజలకు పిలుపునిచ్చారు.






# పోస్టల్ బ్యాలెట్ కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషనర్ దే

**● నియోజకవర్గాల వారీగా ఎంతమంది సిబ్బందిని ఎన్నికల విధులకు కేటాయించారు**

**● ఎంతమందికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వబోతున్నారో సమాచారం లేదు**

**అమరావతి,మే 4 (వార్తాప్రభ) :** ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషనర్ పై ఉందని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిసెట్టి దామోదర్ రావు తెలిపారు. శనివారం ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై పత్రికా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వాహణలో బాగస్వామ్యులవుతున్న ఉద్యోగులందరికి పోస్టల్ పోస్టల్ బ్యాలెట్ వేసుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమీషనర్ కల్పించాలని, అలాగే నియోజక వర్గం వారీగా ఆ జిల్లా పరిధిలో ఎంతమంది ఉద్యోగులను ఎన్నికల విధులకు కేటాయించారు? ఎంతమందికి ఫారం -12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ సంబంధిత ఆర్ ఓ లు ఇవ్వబోతున్నారో నేటికీ స్పష్టమైన సమాచారం అందుబాటులో

- 8లో

# చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ పై ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు



**విజయవాడ,మే 4 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి గూర్చి బహిరంగ సభలలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు మాట్లాడుతున్న దిగజారుడు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. ఈమేరకు శనివారం వెలగపూడి సచివాలయం నందు అడిషనల్ సీఈవో హరీంద్ర ప్రసాద్ ను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పటికీ చంద్రబాబుకు ఏమాత్రం పట్టడం లేదని మల్లాది విష్ణు విమర్శించారు. ఈసీ ఇప్పటికే అనేక సార్లు నోటీసులిచ్చినా.. బాబు తీరులో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. మరలా మార్కాపురం బహిరంగ సభలో సీఎం జగన్ ను సైకో అని, అహంకారి, విధ్వంసకారి, దోపిడీదారుడు అంటూ అవమానించేలా మాట్లాడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. బాబు చేస్తున్న విషప్రచారం తారాస్థాయికి చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదును అందించినట్లు తెలిపారు. అలాగే ఒంగోలు సభలో వైసీపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డిని ఎర్రచందనం స్మగ్లర్ అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధైర్యముంటే మా విధానాలు, పాలసీలపై మాట్లాడాలని.. అంతేగానీ ముఖ్యమంత్రి గూర్చి, వైసీపీ అభ్యర్థుల గూర్చి ఈరకంగా మాట్లాడటం సరికాదన్నారు.

**ల్యాండ్ టైటిలింగ్ యాక్టు మీద దుష్ప్రచారం చేసే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి..**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై ఏమాత్రం అవగాహన లేకుండా చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారని మల్లాది విష్ణు మండిపడ్డారు. ఐవిఆర్ఎల్ సర్వే, పచ్చ మీడియా, ఐ టీడీపీ వెబ్ సైట్ ద్వారా ఇష్టానుసారంగా అబద్ధాలను ప్రచారం చేస్తూ.. ప్రజలలో విషబీజాలు నాటుతున్నారని ధ్వజమెత్తారు. చట్టంపై ముఖ్యమంత్రి స్పష్టంగా వివరణ ఇచ్చినప్పటికీ.. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని, ఆ చట్టం రైతుకు ఉరితాడని, ప్రజల ఆస్తులు కొట్టేసేందుకు జగన్ కుట్ర అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని నిప్పులు చెరిగారు. కూటమి నేతలు చేస్తున్న ప్రచారంలో వాస్తవాలు లేవని, ప్రభుత్వంపై నిందలేస్తూ తద్వారా ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకి విలువలు, విశ్వసనీయత అంటూ లేవని.. ప్రజల నమ్మకాన్ని ఏనాడో కోల్పోయారని విమర్శించారు. కనుకనే ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపుతూ.. వారిని గందరగోళానికి, భయాందోళనకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై కూటమి చేస్తున్న దుష్ప్రచారంపై గత నెల 29 వ తేదీన ఎన్నికల సంఘానికి ఆధారాలతో వైసీపీ ఫిర్యాదు అందజేసినట్లు చెప్పారు.

# అభివృద్ధి...సమర్థ పాలనకు కూటమి అభ్యర్థులను గెలిపించండి:పంతం నానాజీ





**కాకినాడ రూరల్,మే 4 (వార్తాప్రభ) :** అభివృద్ధి సమర్థ పాలనకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు నానాజీ అన్నారు. శనివారం కాకినాడ రూరల్ కొత్తూరు సెంటర్ నుండి రోడ్డు షో ప్రారంభించారు. ఈ ప్రచార యాత్ర కొత్తూరు, రమణయ్య పేట గ్రామాల్లో జోరుగా సాగింది. కార్యకర్తలు నాయకులు అభిమానాన్ని చాటుతూ నానాజీ పైపూల వర్షం కురిపిస్తూ....గజమాలతో సత్కరించారు. రోడ్డు షోతో పాటు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ తరఫున కాకినాడ రూరల్ లో గెలిచిన కన్నబాబు గత ఐదేళ్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి పూర్తిగా అక్రమాలకు అన్యాయాలకు పాల్పడ్డాడన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఆశాజీనికంగా ఉందని, ప్రజలంతా ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి, సంక్షేమంతో కాకినాడ రూరల్ ను ప్రగతి పథం వైపు నడిపిస్తానన్నారు. కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు బ్యాలెట్ లో 6వ నెంబరులో గల గాజు గ్లాసుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసు బాబా, రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి యేసు దాసు,నులుకుర్తి వెంకటేశ్వరరావు, జనసేన, టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జనసేనలో కొనసాగుతున్న చేరికలు..** పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి కాకినాడ రూరల్ లో జనసేన పార్టీలోనికి వేలాదిగా తరలివస్తున్నారని కూటమి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. గొర్రిపూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు అన్నవరం ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ కటకం వీరేశ్వర రావు,6వ వార్డు మెంబరు శివకోటి శ్రీనుబాబుతో పాటు 15 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. రమణయ్యపేట ఎఫ్ సిఐ కాలనీకి చెందిన కాలనీకి చెందిన వైసీపీ నాయకులు అశ్వద్, దుర్గ,మఅరుణలతో పాటుగా పది మంది జనసేన పార్టీలోకి చేరారు. వీరందరినీ కూటమి అభ్యర్థి పంతం నానాజీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం -ఆర్ ఓ డా. పి. సంపత్ కుమార్





**మైలవరం,మే 4 (వార్తాప్రభ) :** బాధ్యతాయుత నిష్పక్షపాత ఎన్నికల సక్రమ నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని నియోజ వర్గ రిటర్నింగ్ అధికారి,జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ అన్నారు.స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల లో శనివారం మైలవరం నియోజకవర్గం లో ప్రిసైడింగ్ అధికా రులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివిప్యాట్ల పనితీరుపై పిఓలు, ఏపివోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించా రు.ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు.అనంతరం జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోలింగ్ అధికారుల విధులు అత్యంత ప్రతిష్టాత్మకం అని,పిఓ గా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు.ఒక్క తప్పు కూడా దొర్లకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.పోలింగ్ రోజున, సంబంధిత పోలింగ్ బూత్ లో పివో దే పూర్తి అధికారంగా ఉంటుందన్నారు. అందరి విధులపైనా పిఓ లకు అవగాహన ఉండాలని సూచించారు. రీపోలింగ్ కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని,ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులు,పొరపాట్లు దొర్ల కూడదని స్పష్టం చేశారు.ఉదయం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. పీఓ లు నిష్పక్షపాతంగా విధులు నిర్వహిం చాలని,ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. తమ వ్యక్తిగత అభిప్రాయాలను, అభిమానాన్ని ఎక్కడా ప్రదర్శించ కూడదని స్పష్టం చేశారు.నియోజకవర్గ పరిధిలోని 124 సున్నిత పోలింగ్ కేంద్రాల్లో మరింత అప్రమత్తంగా విధులను నిర్వహించాలన్నారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని తెలిపారు. మాక్ పోల్ అనంతరం ఈవిఎంలలోని డాటాను డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ చేసి సీల్ చేయాలని సూచించారు. హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రే బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.పిఓ లు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్, పిఓ డిక్లరేషన్ లను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో నింపాలని జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి డా. పి.సంపత్ కుమార్ కోరారు.ఎన్నికల ప్రక్రియ,ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను మాస్టర్ ట్రైనర్ కోటేశ్వరరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, తహశీల్దార్లు టి.ఆర్ రాజేశ్వరరావు, వి. వి. ఎల్ నరసింహారావు, ఝాన్సీ లక్ష్మి, సహాయ రిటర్నింగ్ అధికారి కొండపల్లి మున్సిపల్ కమిషనర్ వై.శంకర్ నాయక్ తదితరు లు పాల్గొన్నారు.

# ముచ్చర్ల గ్రామంలో కాగిత శిరీష ఇంటింటి ప్రచారం



**పెడన,మే 4 (వార్తాప్రభ) :** చడల మండలం ముచ్చర్ల గ్రామంలో కాగిత శిరీష ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తన భర్త టిడిపి బిజెపి జె ఎస్ పి ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆమె ఈ ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రసాదంగా మహిళలకు ఉపయోగపడే ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహాలక్ష్మి పథకం గురించి ప్రత్యేకంగా వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పిటిసి ఆర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరమ్ ప్రసాద్ గ్రామ మాజీ సర్పంచ్ క్రోవి వాయున ఒదనరావు తాజా సర్పంచ్ చందన జగన్మోహన్రావు మండల తెలుగు యువత అధ్యక్షుడు కట్టా సతీష్ గంధం గోపాలకృష్ణ జనసేన మండలాధ్యక్షుడు పూసా వెంకయ్య ఉపాధ్యక్షుడు చీర్ల నవీన్ కృష్ణ బంటుమిల్లి మాజీ జడ్పిటిసి కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన స్వర్ణోత్సవాలు




**మైలవరం,మే 4 (వార్తాప్రభ) :** స్థానిక శాంతినగర్ ఆర్ సి ఏం చర్చి ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభమై న క్రైస్తవుల సహాయ మాత దేవాలయం 50 వసంతాల(గోల్డెన్ జూబిలీ)స్వర్ణోత్సవాలు రెండవ రోజు శనివారం కొనసాగాయి.ఆర్ సి యం విచారణ దేవాలయ ప్రతిష్టాత్సవ మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో సాయంత్రం 4.30 గంటల కు క్రైస్తవుల సహాయమాత స్వరూపం తో తేరు ఏర్పాటు చేసి శాంతినగర్, శుద్దిపేట వీదుల్లో ఊరేగిస్తూ 52 పూసల పరిశుద్ధ జపమాలను ధ్యానిస్తూ, మరియతల్లి గీతాలతో ప్రదక్షిణగా తిరిగి భక్త శ్రద్ధలతో దేవాలయ ప్రాంగణంలో నిలిపారు.అతిధి గురువుగా విచ్చేసిన రెవ.ఫా.లాము జయరాజు (నూజివీడు వికార్ ఫారెన్) ప్రసంగించారు.ఈ 50 వసంతాలు దేవాలయం ద్వారా క్రైస్తవు ల సహాయమాత ఎలా దీవిస్తున్నదో -సకల భాదల్లో,శ్రమల్లో ఉన్న ప్రతి విశ్వాసభక్తు లు దేవాలయంలో మోకరించి ప్రార్థిస్తే యేసయ్య దేవుడు సకల వరాలు దయచేస్తారని తెలిపారు. విచారణ గురువు రెవ. ఫా.అనిత ఫ్రాన్సిస్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన దివ్య సత్రసాదం (అనగా సాక్షాత్తు యేసుని శరీర రక్తాలు) ఈ దివ్య సంస్కారాన్ని పొందుటకు తొలిసారి విచారణ 16 సంఘాల్లోని చిన్నారులు సుమారు 155 మంది బాల బాలికలకు ఈ రోజుతో శిక్షణ (సత్యోపదేశ సంక్షేప జపాల శిక్షణ) పూర్తయిందని తెలిపారు.వీరికి స్వర్ణోత్సవాల ఆఖరి రోజు బిషప్ తండ్రి వారిచే తోలిసారిగా దివ్య సత్రసాదం అందిస్తారని తెలియజేశారు.ఈ మహోత్సవ కార్యక్రమంలో మైలవరం, కొత్త మంగాపురం,కొత్తగూడెం, పుల్లూరు పాత చంద్రగూడెం,కొత్త చంద్రగూడెం, పుల్లూరు కాలనీ,దేవుని చెరువు, తదితర గ్రామల నుంచి విచ్చేసిన సుమారు 700 మంది విశ్వాసులకు ప్రేమ విందు జరిపారు.ఈ కార్యక్రమంలో ఫా.పి. బెర్నార్డ్, ఫా.ఎన్. జ్వానేసు, ఫా. సి. హెచ్ .శౌరీలు,ఉత్సవ కమిటీ సభ్యు లు, విశ్వాసులు పాల్లన్నారు.

# 519 మంది ఎన్నిక సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకున్నారు-ఆర్ ఓ



**మైలవరం,మే 4 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రము నందు శనివారం 519 మంది ఎన్నిక సిబ్బంది వారి ఓటు హక్కు వినియోగించుకున్నారని మైలవరం నియోజవర్గ రిటర్నింగ్ అధికారి,జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కు వినియోగించుకునే నిమిత్తం ఎల్ బి ఆర్ సి ఈ లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రము ఏర్పాటు చేయడం జరిగిందని మే నెల 04, 06 తేదీలలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల సిబ్బంది వారికి కల్పించిన బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆర్ ఓ సంపత్ కుమార్ తెలిపారు.4వ తేదీ శనివారం 519 మంది ఎన్నిక సిబ్బంది వారి ఓటు హక్కు వినియోగిం చుకున్నారని తెలియజేశారు.ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది వారి ఓటు హక్కు వినియోగించుకోవలసినదిగా జేసి డా.సంపత్ కుమార్ కోరారు.

# కోటికొక్కడు మన చంద్రన్న రుణం తీర్చుకుందాం



**విస్సన్నపేట,మే 4 (వార్తాప్రభ) :** ప్రపంచ దేశాలలో సాంకేతికంగా తెలుగు రాష్ట్రాల యువత వివిధ రంగాలలో విజేతలుగా నిలిచారంటే దానికి ప్రధాన కారణం మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అని ఎన్ ఆర్ ఐ వల్లభనేని గిరి అన్నారు. స్థానిక కమ్మ సేవా సమితి కళ్యాణ మండపంలో యువతతో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కోటి మందిలో చంద్రన్న వంటి మనిషి ఒక్కరే ఉంటారని హైటెక్ సిటీ నిర్మాణం ఆయన ఆలోచన అన్నారు. ఈనాడు సాంకేతికంగా దేశంలో మన తెలుగువారు ఉన్నత శిఖరాలను అధిరోహించారంటే దానికి ప్రత్యక్ష కారణం మా చంద్రబాబు మాత్రమే అని చెప్పారు. అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు సువర్ణ పాలనను మనం పొందాలంటే ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు పనిచేయాలన్నారు. యువత ఆర్థిక ఎదుగుదలకు ప్రధాన కారణమైన చంద్రన్న ముఖ్యమంత్రిని చేసి మనం రుణం తీర్చుకుందాం అన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పిట్టల వారి గూడెం ఎత్తిపోతల పథకం ఏర్పాటు అయితేనే రైతన్నల కుటుంబాలలో ఆనందం ఉంటుందని అది ఒక చంద్రన్నకు మాత్రమే సాధ్యమన్నారు. టెక్నాలజీని యువతకు అందించి తానున్నానని భరోసా ఇచ్చి ఈరోజు ప్రపంచంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి మన చంద్రన్న అని చెప్పారు. సమిష్టిగా కలిసి పని చేద్దామని మనం కన్న కలలను సహకారం చేసుకుందామన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఎన్టీ వెంకటేశ్వరరావు మండల టిడిపి అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు జిల్లా నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు, రాయల సుబ్బారావు రాష్ట్ర తెలుగు యువత నాయకులు కే రాజా జిల్లా తెలుగు యువత నాయకులు తుమ్మలపల్లి అనిల్ అనుమోలు శివ బాజీ ,వడ్లమూడి చంటి కిలారి అప్పారావు మురుగుల ప్రసాద్ ముత్తం శెట్టి వంశి, స్టాలిన్ ప్రభాకర్ తుమ్మలపల్లి సునీల్ కేజీ స్వామి రామకృష్ణ దమాలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో మండల టాపర్ నవీన్ రెడ్డికి సన్మానం



**గంపలగూడెం,మే 4 (వార్తాప్రభ) :** గంపలగూడెం మండలం పెనుగొలను లో శుక్రవారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జరిగిన పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో 584 మార్కులు సాధించి ప్రథమ స్థానం వచ్చిన సత్యాలపాడు గ్రామ విద్యార్థి వెన్నపూస నవీన్ రెడ్డి కు ఘనంగా సత్కరించారు. సాయిబాబా కమిటీ సభ్యులు నవీన్ రెడ్డికి ప్రోత్సాహక నగదు, జ్ఞాపిక అందజేసి శాలువ కప్పి సత్కరించారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మహమ్మద్ గాలి షహీద్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ప్రయోజనాలే జగనన్న ఆశయం

● వల్లభనేని వంశీ వై యస్ ఆర్ సి పి గన్నవరం అభ్యర్థి





**హనుమాన్ జంక్షన్, మే 4 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శనివారం బాపుల పాడు మండలం లోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా శేరినరసన్న పాలెం గ్రామ పంచాయతీ లోని ముందడుగు నెంబర్ 1 లో ఉన్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఇంటికి వెళ్లి అనిల్ కుమార్ తల్లి దండ్రులు కైలే జ్ఞానమణి, సంజీవరావు ఆశీస్సులు అందుకున్నారు. జ్ఞానమణి ప్రార్థన అనంతరం ప్రచారం ప్రారంభించారు. వందలాదిమంది వెంటరాగా శేరీ నరసన్నపాలెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అడుగడుగున మహిళలు మంగళ హారతులు ఇచ్చి బ్రమ్మరథం పట్టారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ అడపా అంజిబాబు వంశీ వెంట ఉన్నారు. అలాగే ఏ గ్రామానికి వెళితే ఆ గ్రామ నాయకులు వంశీ వెంట ఉంటున్నారు. కె. సీతారాం పురం, పెరికీడు దంటగుంట్ల , కాకులపాడు, రామన్న గూడెం , కానుమోలు , ఆరుగోలను, ఓగిరాల గ్రామాలలో పర్యటన చేశారు. కాకులపాడు 100 కుటుంబాలు తెలుగు దేశం పార్టీ నుండి వై యస్ ఆర్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే వంశీ కండువాలు వేసి ఆహ్వానించారు. గ్రామగ్రామాన ప్రజాదరణ సంబరాలు అంబరాన్నంటాయి. మందుగుండు సామగ్రి కాల్చారు . తీన్మార్ డప్పులు ఒక ప్రక్క డాన్స్ లు మరోప్రక్క చేశారు. వికలాంగులు సైతం హుషారుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొసుల శివ భారత్ రెడ్డి , కనుమూరి రాజాబాబు, కనుమూరి శివాజీ రాజు, నక్కా గాంధీ, అవిర్నేని శేషగిరిరావు , దయాల విజయ నాయుడు , ఎర్లంశెట్టి రామాంజనేయులు, చెరుకూరి శ్రీనివాస్, కాజా ప్రసాద్ , మూర్తి ,ఎరగొర్ల నాగేష్ , కొమరవల్లి గంగా భవానీ , చెన్నుబొయిన శివయ్య , పండు నాగార్జున , పల్లపోతు జాన్ ప్రకాష్ , బొచ్చా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ ని భారీ మెజారిటీతో గెలిపించండి

● గోపి నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్వర్ గౌడ్, అందెల కుమార్ యాదవ్





**హైదరాబాద్, మే 4 (వార్తాప్రభ) :** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని గోపి నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు అందెల కుమార్ యాదవ్ కోరారు. ఈ విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు, పథకాలు హామీలు ఓటర్లకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అద్భుతంగా పనిచేస్తుందని ప్రజల తరఫున ప్రజల కొరకు పాలన చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అందెల కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు విస్తృత సేవలు అందిస్తుందని నిరుద్యోగుల విషయంలో కానీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్య విషయంలో గాని, ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో గాని చాకచక్యంగా ప్రజల మన్ననలను పొందిందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక ఎంపీ సీట్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. గోపి నగర్ లో ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్య పరుస్తూ చేవెళ్ల ప్రాంతం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జాంగిర్ భాయ్, అలీ భాయ్, యాదగౌడ్, వీరేశం గౌడ్, రాజు గౌడ్, కృష్ణ యాదవ్, కుమార్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, జయ, బేగం, గఫూర్ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపులపాడు మండలంలో భారీగా వైఎస్ఆర్ సీపీ నుంచి టిడిపిలోకి చేరికలు



**హనుమాన్ జంక్షన్, మే 4 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం పలు గ్రామాలనుంచి బొకినాల సాంబశివరావు ఆధ్వర్యంలో దాదాపు 100 మంది కార్యకర్తలతో వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలోకి జనసేన బిజెపి బలపరిచిన టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో టిడిపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే బొమ్ములూరు గ్రామం నుంచి మరి కొంతమంది యార్లగడ్డ సమక్షంలో టిడిపిలోకి రావడం జరిగింది.రానున్న ఎన్నికల్లో యార్లగడ్డ వెంకట్రావు గెలుపు కోసం శక్తి మేర తమ వంతు కృషి చేస్తామని అలాగే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో దళితులకు అందాల్సినటువంటి పథకాలు నిర్వీరమయ్యాయని బొకినాల సాంబశివరావు అన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 9పథకాలు గ్యారంటీ - బొర్రా కిరణ్





**జి.కొండూరు,మే 4 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 9 పథకాలను గ్యారెంటీగా అమలు చేస్తుందని మైలవరం కాంగ్రెస్ పార్టీ, వామపక్ష సీపీఐ, సీ పీ ఎం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్ అన్నారు.సాధారణ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని జి.కొండూరు, గడ్డమ-ణుగు,సి హెచ్ మాధవరం, మునగపాడు,సున్నంపాడు, దుగ్గిరాల పాడు గ్రామాలలో సీ పీ ఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల వీరాంజనేయులు తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముఖ్యంగా మహిళలకు మహిళా మహాలక్ష్మి పథకం క్రింద ఒక సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు (ప్రతి నెల నేరుగా వారి ఖాతా లోకి 8,333 లు చొప్పున) ఇవ్వడం జరుగుతుందని బొర్రా కిరణ్ తెలిపారు.వైసీపీ, టీడీపీ ఎవరకి ఓటు వేసిన బీజేపీ ఖాతాలోకి ఆ ఓటు వెళ్తుందన్నారు.ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.పీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రజలను మోసం చేసిన బీజేపీ తో ప్రధాని మోడీ తో అధికారంగా బాబూ, అనధికారికంగా జగన్ జత కట్టి ప్రజలను మోసం చేస్తారా? అని ప్రశ్నించారు.బీజేపీ తో అంటకాగుతున్న ఆ ఇద్దరిని నమ్మొద్దని ప్రజలను కోరారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కిరణ్ వివరించారు.రాష్ట్ర హితం కోసం కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మతతత్వ పార్టీ బీజేపీ,వైసీపీ,టీడీపీ లను ఈ ఎన్నికల్లో చిత్తుగ ఓడించాలని ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమం లో సర్పంచ్ గొంది సురేష్, కాంద్రకొండ అప్పారావు,దున్నపోతుల శ్రీను,అక్కల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సభలు సమాప్తం..

**నరసాపురం,మే 4 (వార్తాప్రభ) :** ఎన్నికలు వచ్చాయంటే రాష్ట్రమంతటా కోలహలాలు. ఒకేసారి అసెంబ్లీ, పార్లమెంటులకు ఎలక్షన్ జరిగితే దేశమంతా నానా హడావుడి. నాయకులు హంగామా. రోడ్ షోలు. బహిరంగ సభలు. ఆయా పార్టీల అగ్ర నాయకులు తమ అభ్యర్థుల గెలుపు కోసం పలు అవస్థలు పడుతుంటారు రకరకాల గిమ్మిక్కులు. జిమ్మిక్కులు చేస్తుంటారు. తెలుగుదేశం పార్టీ (టిడిపి) జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ నెలలో నర్సాపురం బహిరంగ సభలో పాల్గొన్నారు. తర్వాత జనసేన అధ్యక్షుడు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర నిర్వహించారు. కూటమి బలపరిచిన జనసేన అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిరెడ్డి నాయకరుకు గ్లాస్ గుర్తు మీద, భారతీయ జనతా పార్టీ (బిజెపి) అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకు కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఆ ఇద్దరు నాయకులు ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దుష్ట పాలనకు చరమగీతం పాడాలంటూ పిలుపునిచ్చారు. రాష్ట్రం అధోగతి పాలయ్యిందంటూ తెలిపారు. స్థానిక శాసనసభ్యుడు ముదునూరి ప్రసాదరాజు నియంత పాలన సాగించడంటూ దుయ్యబట్టారు.అక్రమర్జనతో ధన సంపాదినే ధ్యేయంగా పనిచేసి, అభివృద్ధిని గాలికి వదిలేసాడంటూ విమర్శించారు. ఈ రెండు సభలు సూపర్ సక్సెస్ అయినట్లు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. చివరగా మే నెల మూడో తేదీ ఇక్కడ బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు ఒక్కడినే విమర్శించారు. దత్త పుత్రుడు , ప్యాకేజీ స్టార్ అంటూ పవన్ కళ్యాణును ఉద్దేశిస్తూ పలుచోట్ల ప్రసంగించిన ముఖ్యమంత్రి నరసాపురం సభలో ఆ మాటలు చెప్పకపోవడం గమనార్హం. ఈ సభలో ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఎందుకు విమర్శించలేకపోయా రోనని విశ్లేషకులు అంటున్నారు. ఫ్యాన్ ఇంట్లో ఉంటుంది. సైకిల్ ఇంటి బయట ఉంటుంది. గ్లాసు సింక్లో ఉంటుంది. ఫ్యాన్ గుర్తు కు ఓట్లు వేయకపోతే సంక్షేమ పథకాలు కొనసాగవు అంటూ ముఖ్యమంత్రి అన్న మాటలను నరసాపురం నియోజకవర్గం ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఇంతటితో ఇక్కడి సభలు సమాప్తం.

# బి.ఆర్.ఎస్. నుంచి కాంగ్రెస్ లోకి భారీగా వలసలు

- కండవ కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,మే 4 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గ లోని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,కాంటెస్టడ ఎమ్మెల్యే వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు,ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు.అని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు,అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు,మున్న,రఫీ,మొహమ్మద్షఫీ,గౌస్, సత్తార్,ఇర్ఫాన్, మొహామీద్ ఖాదీమ్,షేబినా,ఎండి గౌస్,ఎండి ఖాజా,సయ్యద్ అలీ,ఎస్.కె యాకుబ్,సయ్యద్ కాలీమ్,యాసిన్,ఫిరోజ్,ప్రదీప్,అరుణ యాదవ్,మున్న,రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,మే 4 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో సాంప్రదాయ సంస్థ వారు ఈశ్వర్ ప్రసాద్ అద్వర్యం లో "జగదానంద కారక" సద్గురు శ్రీ త్యాగరాజ జయంతి ఉత్సవం నిర్వహించారు.శ్రీ శ్రీరామ్ జొన్నలగడ్డ శిష్య బృందం త్యాగ రాజ కృతులు ,పంచ రత్న కీర్తనలు ఆలపించారు. వీరికి వయోలిన్ పై వాసు శాస్త్రి,మృదంగం పై కృష్ణ శ్రవణ్,అరవింద్,భార్గవ్,కీబోర్డ్ పై సుమేద్ లు సహకరించారు.హైదరాబాద్ నగరం లో ఉన్న సంగీత గురువులు,సంగీత ప్రియులు అందరు ఈ జయంతి ఉత్సవం లో పాల్గొన్నారు.



# ఈటెల రాజేందర్ విజయానికి ప్రచారం నిర్వహించిన వడ్డేపల్లి

**కూకట్ పల్లి మే 4 (వార్తాప్రభ)** కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ లో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుకై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు డోర్ టు డోర్ ఎన్నికల



ప్రచారం నిర్వహించారు. స్థానికులను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ ని గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి ఎంపీగా రాజేందర్ ఎన్నికైతే అల్లాపూర్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కావున ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**O.S. No. 763 of 2021**
Between :-
Katragadda Ramesh
... PLAINTIFF
And
M/s. Sri Satya Jainendra Traders, Rep. by its Managing Partner Thathineni Srinivasa Rao & 3 Others ... DEFENDANTS
1). M/s. Sri Satya Jainendra Traders, Rep. by its Managing Partner Thathineni Srinivasa Rao, Son of Nageswara Rao, Plot No. 12, Block No. B-3, New Autonagar, Kanuru, VIJAYAWADA- 520 007.
... (1st Defendant)
2). Thathineni Srinivasa Rao, Son of Nageswara Rao, Mg. Partner of M/s. Sri Satya Jainendra Traders, Resident of D.No. 41-1/10-16, Nehru Nagar, 3rd Lane, Krishnalanka, Vijayawada-520 013.
... (3rd Defendant)
Please take notice that the above Suit had filed for Recovery of Suit Amount based on Undertaking Deed and the Hon'ble Court ordered notice to both of You (**Defendants 1 and 3**) and posted the Suit to 27-06-2024 for your appearance. So, both of you are hereby requested to appear before the above Hon'ble Court on 27-06-2024 at 10-30 A.M. in Person or through your Advocate in the above Suit, failing which the matter will be decided in your absence.
**Date of Adjournment : 27-06-2024**
**(By Order of the Hon'ble Court)**
**T. Anjaneyulu**
Advocate
Vijayawada-3
4-5-2024.

# రాష్ట్ర స్థాయి చదరంగం ఎంపిక పోటీలు

**మందమర్రి మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ సర్దార్ శ్రీ జలగం వెంగ తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ వారి సౌజన్యం తో, మాంచెరి యల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మందమర్రి బుడుదగూడెం లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల నందు. మరియు జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీలు నిర్వహించబడును ఈ టోర్నమెంట్ లో. బాల బాలికలు ఉమ్మడి జిల్లా నుండి ప్రతి గ్రూప్ నుండి ఇద్దరు చొప్పున, హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొందురు. స్విస్ లీగ్ పద్ధతి లో జరుగు ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు . బాల బాలికలకు ప్రోత్సాహబహుమతులతో సత్కరించబడును. చదరంగం క్రీడాకారులు అందరికి ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ కార్యక్రమంలో రవీందర్. కొంగల తిరుపతిరెడ్డి ఈగ కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ హమిద్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్నిక ప్రచారం



**శేరిలింగంపల్లి,మే 4 (వార్తాప్రభ)**:కొండాపూర్ డివిజన్ లో కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల విస్తృత ప్రచారం జరిగింది.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డి కి మద్దత్తుగా శనివారం శ్రీ రామ్ నగర్ ఏ బ్లాకులో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ఇంటి ఇంటికి తిరుగుతూ,నేరుగా ఓటర్లను కలసి,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ ఓటర్లను అభ్యర్థించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకం కూడా పేద ప్రజలకు అందుతుందని అన్నారు.మన ప్రియతమా నాయకులు,మన ఎంపీ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డి ని గెలిపించి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరించి, యోగక్షేమాలు తెలుసుకొనే మంచి మనసున్న నాయకులు మన రంజిత్ రెడ్డి అన్న అని అన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికలలో అఖండ మెజారిటీతో రంజిత్ రెడ్డి అన్నని గెలిపించుకుందామని అన్నారు.కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసీసీ స్పోక్ పర్సన్ వేణు గోపాల్ రెడ్డి,టీ.కృష్ణ,ఆదిల్ పటేల్,మాకబుల్ చిచ్చా, జంగం గౌడ్,సాజీద్,నీలం లక్ష్మి నారాయణ,వెంకట్ రెడ్డి,డా. మల్లేష్ యాదవ్,రంగారెడ్డి, ఇంద్ర,ఆకాష్,చంద్రమౌళి, వెంకటేష్ పటేల్,మొహ్మద్ మతిన్,ఫయాజ్,యూసఫ్ బేగ్,సాజీద్,బురాన్,శైలేష్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, స్వామి సాగర్,కేశం కుమార్ ముదిరాజ్,మొహ్మద్ ఖాసీం, డా రమేష్,వెంకటేష్, వెంకట్ రెడ్డి,లక్ష్మణ్,ప్రభాకర్,షేక్ జహంగీర్,సయ్యద్ ఉస్మాన్, సాబేరా బీ,సాదిక్,సంజు, సలీం,రెహమాన్,గొలుసుల నరసింహ,వల్లెపు శ్రీనివాస్, జహంగీర్,ఘోస్ పటేల్, దేవేందర్,నవీన్,జగన్, సత్తయ్య,హరీష్,సంతోష్, నాగరాజు,తిరుపతి,వి.శ్రీను, శైలజ,ప్రసాద్ కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు ఈ ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జవహర్ నగర్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## -మేయర్ దొంతగాని కోటేష్ గౌడ్



**జవహర్ నగర్,మే,04:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వం నిధులతో సాధ్యమవుతుందని. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మెట్టు ఆశా కుమారి మరియు సీనియర్ నాయకులు మెట్టు వెంకన్న ఆధ్వర్యంలో రోడ్ షో మరియు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన మహిళా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐసిసి నాయకులు ఆల్ ఇండియా కాంగ్రెస్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అనిల్ థామస్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, హాజరయ్యారు. ఈ సమ్మేళనాన్ని ఉద్దేశించి మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానికంగా అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం నిధులతో ముందుకు సాగుతామని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా కోరారు.జవహర్ నగర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ సమస్యలు తీరాలన్నా, ఇళ్లపట్టాల సమస్యలు తీరాలన్నా, పారిశ్రామికంగా అభివృద్ధి చెంది పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి అందాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం జవహర్ నగర్ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉందని ,యువత, మహిళలు, ఆలోచించుకుని జవహర్ నగర్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమ్మేళనం, రోడ్ షో లలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది పత్రికలే- బండి రమేష్

**కూకట్ పల్లి,మే 4 (వార్తాప్రభ)**:ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది పత్రికలేనని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సియాసత్ ఉర్దూ పేపర్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం అవినీతిని వెలికితీయడంలో పత్రికలు ప్రసారమాధ్యమాలు ఎంతగానో,దోహదపడతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక పత్రిక 75 సంవత్సరాలు మముగడ సాగించడం గొప్ప విషయం అభినందనీయం అన్నారు. పత్రిక నడపాలంటే ఎంతో వ్యయ ప్రయాసలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అన్నారు. దేశం కోసం ప్రాణాలు ధార పోసింది దేశానికి దశ దిశ చూపింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి హయాం లో దేశ ప్రజలకు వరిగింది ఏమీ లేదన్నారు.జీఎస్టీ పేరుతో దేశ ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. ఒకసారి కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే అభివృద్ధికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సియాసత్ పేపర్ ఎండి అమీర్ అలీ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వేణు, నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి తదితరులు మాట్లాడారు.




## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ

# పలు కాలనీలలో గడపగడపకు విస్తృతంగా ప్రచారం-కార్పొరేటర్ చిత్ర సుబ్రమణ్యం



**జవహర్ నగర్,మే,04: (వార్తా ప్రభ)**మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ కార్పొరేటర్ అళగిరి చిత్ర సుబ్రహ్మణ్యం,పలుకాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.హస్తం గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జంగయ్య, వి.కుమార్, గుద్దల బాబు, శ్రీరాములు, వి. నరసింహ, వి.శివ, శంకరమ్మ, స్వప్న, నిర్మల రాణి, రేణుక, శారద, గంగామణి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ లో జలగం వెంగళరావు 102 వ జయంతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ సర్దార్ శ్రీ జలగం వెంగళరావు 102 వ జయంతి వేడుకలు సుజాతనగర్ మండల కేంద్రంలో రైతులు జలగం అభిమానుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు సామాన్య వ్యక్తిగా రాజకీయ అరంగేట్రం చేసి.. దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని శాసించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 6వ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా పనిచేశారాయన. ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన హయాంలోనే జిల్లాలో విద్య, వైద్యం, విద్యుత్, రహదారి రంగాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సయ్యద్ యాకూబ్ అలీ చింతలపూడి జగన్ గూని వీరభద్రరావు దొంచరపు శ్రీనివాస్ మంద రవి పోటు కేశవరావు సంగు రాజేష్ ప్రభాకర్ రెడ్డి కొండ మండే నరసింహారావు సతీష్ భూక్య లక్ష్మణ్ అజ్మీరా భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అప్రకటిత కరెంట్ కోతలు నివారించండి

- ఖమ్మం బీఎస్పీ ఎంపీ అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నియోజకవర్గంలో అప్రకటీత విద్యుత్తు కోతలను నివారించాలని ఖమ్మం బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కొత్తగూడెంలో రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయని చంటి పిల్లలు,ముసలి వారు ఎండలకు ఉక్కపోతలకు బయట ఉండే పరిస్థితులు లేవని ఇంట్లో ఉందమనుకుంటే పగలు,రాత్రి అనే తేడా లేకుండా రోజుకు 20సార్లకు పైగా అప్రకటీత విద్యుత్తు కోతలు విధిస్తున్నారని గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు కొత్తగూడెంలో 132/33 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్ మంజూరు జరిగి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు.తక్షణమే విద్యుత్తు అదికారులు,జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విద్యుత్తు కోతలను నివారించాలని కోరారు

# బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించండి

- ఎన్నికల ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు



**నిజాంపేట్ మే 4 (వార్తాప్రభ)** : నిజాంపేట్ 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రణీత్ గేటెడ్ కమ్యూనిటీస్ సర్కిల్ లో స్ట్రీట్ మార్కెట్లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేంద్ర విజయాన్ని కాంక్షిస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి నవభారత నిర్మాత నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో 71 బూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి,72 బూత్ ప్రెసిడెంట్ విజ్ఞాన్ రెడ్డి, సునీల్ రెడ్డి, సోమశేఖర్, భార్గవి రెడ్డి, సుమన్, దిలీప్ వర్మ, బాలకృష్ణ, వికాస్, జనార్ధన్, శ్రీనివాస్, శివప్రసాద్, వెంకట్ రెడ్డి, నారాయణమూర్తి, సురేష్, రమ్య, విజయలక్ష్మి, అపర్ణ, శాంతా, పార్వతి స్థానిక రెసిడెన్సర్స్ పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం లో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్



**కుత్బుల్లాపూర్ మే 4 (వార్తాప్రభ)** : మల్కాజ్గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్య నగర్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారం లో శనివారం బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని భారతీయ జనతా పార్టీ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమం లో డా.ఎస్ మల్లారెడ్డి,బక్క శంకర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,గిరివర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శేఖర్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు పులి బలరాం,జాకి,అంజయ్య, వీరేశం, సింహాద్రి,పురుషోత్తం,యాకయ్య,బీకే పాండే, ఉమేష్ సింగ్,ప్రమోద్ సింగ్, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, కృష్ణ, సాయిలు, చిత్తారి, యు.ఎన్.ఆర్ సురేష్ గౌడ్, శ్రీను ముదిరాజ్, నందు గౌడ్, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, అర్జున్ ముది రాజ్,నరేష్, వెంకట్,మహేష్,అభిద్, మూర్తి శివ,శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కూటమిలో నంబర్ టూగా పవన్.. ప్రభుత్వంలో కూడానా ?

జనసేన అధినేత కూటమిలో నంబర్ టూ గా అవతరించారా అంటే చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యతను బట్టి చూస్తే అదే నిజం అనిపిస్తోంది. బాబు ప్రతీ విషయంలోనూ పవన్ ని రిఫరెన్స్ గా తెస్తున్నారు. ఆయనతో నేను అంటున్నారు. మేమిద్దరం మీ కోసం అని అంటున్నారు. మేము త్యాగాలు చేశామని అది ప్రజల కోసమని అంటున్నారు. పవన్ రియల్ హీరో అని కీర్తిస్తున్నారు. ఇవన్నీ చూసినపుడు కచ్చితంగా ఎవరికైనా ఒక్కటే అనిపిస్తుంది కూటమిలో బాబు తరువాత పవనే అని. పవన్ తోనే ఎన్నికల ప్రచారాలూ ఎన్నికల మ్యానిఫెస్టో ఆవిష్కరణలు పవన్ తోనే కలసి రాజకీయ వ్యూహాల రూపకల్పనలు ఇవన్నీ చూస్తూంటే 2014 కంటే కూడా 2024లో పవన్ ప్రాధాన్యత టీడీపీలో పెరిగింది అని అంటున్నారు. పవన్ కి ఇచ్చినవి 21 సీట్లు మాత్రమే. 144 సీట్లలో టీడీపీ పోటీ చేస్తోంది. ఇక 10 అసెంబ్లీ సీట్లలో పోటీ చేస్తున్న బీజేపీ నుంచి కూటమి ప్రచారంలో ఎవరూ పాల్గొనడం లేదు. ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ దగ్గుబాటి పురంధేశ్వరి రాజమండ్రి ఎన్నికల ప్రచారంలో పూర్తిగా నిమగ్నమయిపోయారు. ఆమె తన గెలుపు కోసం కష్టపడుతున్నారు. ఇక బీజేపీకి చెందిన ఇతర కీలక నేతలు కూడా బాబు పవన్ లతో కలసి ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకోవడం లేదు. దాంతో బాబు తరువాత పవన్ అన్నది రూఢీ అవుతోంది. అన్నీ అనుకూలించి రేపటి రోజున కూటమి అధికారంలోకి వస్తే చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు. అందులో రెండవ మాటకు తావే లేదు. మరి బాబు సీఎం అయితే పవన్ ఏమి అవుతారు అన్నదే జనసైనికులతో పాటు అందరినీ దొలిచేస్తున్న ప్రశ్న. చంద్రబాబు ఈ ఎన్నికల గండం నుంచి గట్టెక్కేందుకు పవన్ ని పట్టుకుని మునగ చెట్టు ఎక్కిస్తూ తెగ పొగుడుతున్నారు కానీ ఆయన తీరా గెలిచేశాక అదే విధంగా పవన్ తో మెలుగుతారా అంటే కచ్చితంగా చెప్పలేమనే అంటున్న వారు ఉన్నారు. పవన్ కి న్యాయంగా చూస్తే హోం శాఖ వంటి కీలకమైన పదవి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ రోజు కూటమిలో నంబర్ టూగా చూపిస్తున్న పవన్ ని రేపు ప్రభుత్వంలోనూ నంబర్ టూ చేయాలి. కానీ చంద్రబాబు నంబర్ టూ అంటేనే చికాకు పడతారు అన్నది ఆయన సుదీర్ఘమైన రాజకీయ ప్రస్థానం చూస్తే అర్థం అవుతుంది. ఆనాడు ఎన్టీఆర్ ని గద్దె దించే సమయంలో తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు ఎనలేని ప్రాధాన్యతను బాబు ఇచ్చారు. తన పక్కనే కూర్చోబెట్టుకున్నారు. అన్నీ ఆయనకు చెప్పే చేసేవారు ఆయనతోనే మంతనాలు జరిపేవారు. దీంతో పొంగిపోయిన తోడల్లుడికి ఉప ముఖ్యమంత్రి ప్రామిస్ కూడా బాబు చేశారు. తీరా చూస్తే ప్రభుత్వంలో రెండవ అధికార కేంద్రం ఉండరాదని అది క్షేమకరం కాదని చెప్పి తోడల్లుడికి కనీసం మంత్రి పదవి కూడా ఇవ్వలేదు అని చెబుతారు. ఇపుడు చూస్తే పవన్ కళ్యాణ్ కి కూటమిలో ప్రాధాన్యత దక్కుతోంది అంటే అది ఎన్నికల సమయం కాబట్టి అంటున్నారు. ఆయన వెనక బలమైన సామాజిక వర్గం ఉంది. అభిమానులు ఉన్నారు. దాంతో పవన్ ని వెంట తిప్పుకుంటున్నారని తీరా అధికారం చేతిలో పడగనే బాబు పవన్ ని ఉప ముఖ్యమంత్రిగా హోం మంత్రిగా చేసి పక్కలో బల్లెం మాదిరిగా చేసుకుంటారా అన్న చర్చ అయితే సాగుతోంది. కాపు నేత మాజీ మంత్రి చేగొండి హరిరామజోగయ్య అయితే పవన్ ని నంబర్ టూ గా చేయమని అది ఎన్నికల సభలలోనే ప్రకటించమని ఒక లేఖ రాశారు. దానికి పవన్ బాబు ఇద్దరి నుంచి రెస్పాన్స్ లేదు. పవన్ వరకూ అయితే ఆయన తొలి లక్ష్యం జగన్ గద్దె దిగి మాజీ సీఎం కావడం. అందువల్ల ఆయన ప్రస్తుతం వేరే వాటి మీద ఆలోచించడం లేదు. ఒక విధంగా చెప్పాలంటే ఆయన బేషరతుగానే కూటమికి మద్దతు ఇస్తున్నారు. ప్రజల కోసం తాము ఇద్దరము తగ్గామని బాబు చెబుతున్నారు కానీ అసలైన తగ్గడం పవన్ మాత్రమే చేశారు అన్నది రాజకీయం తెలిసిన వారికి అర్థమయ్యే విషయం. మరి పవన్ ఇంతటి త్యాగానికి విలువ ఆయన కోరుతారా లేక జగన్ దిగిపోయారు ఏపీ ప్రజలకు న్యాయం జరిగింది అని జస్ట్ ఎమ్మెల్యేగా ఉండి తన సినిమాలు తాను చేసుకుంటారా అన్నది చూడాల్సి ఉంది. ప్రభుత్వంలో కనుక పవన్ ఉప ముఖ్యమంత్రిగా కీలక హోం మంత్రిగా ఉంటే మాత్రం పవన్ దే పై చేయి అయినట్లుగా అంతటా కనిపిస్తుంది. అది టీడీపీ భావి వారసుడు లోకేష్ సైతం సైడ్ అయిపోయేటంతగా పవన్ అధికార కళ కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది అని అంటున్నారు. మరి దానిని కూడా తట్టుకుని పవన్ కి కిరీటం తొడిగి పక్క కుర్చీ వేస్తారా అన్నది పెద్ద ప్రశ్న. చంద్రబాబుకు అయితే ప్రస్తుతానికి పవన్ మీద నిజాయతీగా ప్రేమాభిమానాలు ఉన్నాయని భావించాలి. మరి ఆ అభిమానంతో పవన్ ని ప్రభుత్వంలోనూ తన పక్కన పెట్టుకుంటే మాత్రం మొత్తం చంద్రబాబు రాజకీయ చరిత్రలో సరికొత్త బాబునే అంతా చూస్తారు అన్నది నిజం.

## గెలుపే దిశగా అడుగులు వేస్తున్న మేకపాటి విక్రమ్ రెడ్డి

### ప్రజాదరణ లేని నాయకులు పోయినా..ఉన్నా.. ఒరిగేదేమీ లేదు



**చేజర్ల మే 04 (వార్తాప్రభ)** జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఆత్మకూరులో వైసిపి పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలు భావిస్తున్నారని మండల వైసిపి నేతలు తెలిపారు. ఈ మండలంలో గతంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినవారు వారి లబ్దికోసం ఈ ఐదు సంవత్సరాలు కాలక్షేపం చేసి వారి పబ్బం గడుపుకొని తిరిగి వైసిపి నుండి టిడిపిలోకి వెళ్లడంపై ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని రాజకీయ పరిణితి చెందిన విశ్లేషకులు మాట. వచ్చిన వారే వెళ్లారు తప్ప ప్రజలు ఎక్కడ కూడా తెలుగుదేశం పార్టీలోకి వెళ్లిన దాఖలాలు చాలా తక్కువగానే ఉన్నట్లు వైసిపి నేతలు నుండి వస్తున్న సమాచారం. అయితే ప్రజలు



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై అభిమానం ఎక్కడా తగ్గలేదని జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక ఓటు మొత్తం జగన్మోహన్ రెడ్డి ఖాతాలోకి వెళ్ళనున్నట్లు వైసిపి వర్గాల విశ్వసనీయ సమాచారం. అలాగే ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి చాలా చాకచక్యంతో గతంలో ఆశపడి వైసిపిలోకి వచ్చిన వారు ముందుగానే టిడిపికి వెళతారనే అనే సంకేతాలు తెలుసుకున్న నేపథ్యంలో రాజకీయంగా చాలా జాగ్రత్తలు తీసుకున్న విషయం అచ్చొచ్చినట్టు కనపడుతుంది. రాజకీయ నాయకుడికి ఉన్న లక్షణం కూడా అదే విధంగా ఉండాలి అంటూ మేకపాటి విక్రమ్ రెడ్డిని పలువురు ప్రశంసిస్తున్నారు. అయితే ఇటీవల తెలుగుదేశం పార్టీలో భారీ ఎత్తున ప్రజలు వలసలు పోతున్నారని సోషల్ మీడియాలో వచ్చే కథనాలకు ఓటర్లు మొత్తం తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నారంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని మండల వైసిపి నాయకుల నుండి వస్తున్న వాఖ్యలు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి బారీ ఆధిక్యంతో గెలుస్తారని వైసిపి నేతల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్ లక్ష్యం

### - రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 63 వ డివిజన్ ఉడాకాలనీలో ఎన్నికల ప్రచార అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడి ఆరోగ్య అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటికీ వైద్యాధికారులను పంపించి వైద్య సేవలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రూ.16,852 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలు, వివిధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంతోపాటు నాడు%-%నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేసినట్లు వెల్లడించారు. కనుకనే నీతిఆయోగ్ విడుదల చేస్తున్న ఆరోగ్య సూచీల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పారు. అలాగే ప్రజలకు డిజిటల్ వైద్యసేవల కల్పనలో., రాష్ట్రంలోని పౌరులకు టెలీ మెడిసిన్ సేవల కల్పనలోనూ ఏపీ తొలి స్థానంలో నిలుస్తున్నట్లు తెలిపారు. వైద్యం కోసం ఏ పేదవాడు అప్పులపాలు కాకూడదనే తాపత్రయంతో గతంలో ఎన్నడూ లేనంతగా ఉచిత వైద్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ సీఎం జగన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3,257 సేవలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురాగా.. అప్పటివరకు కేవలం 748 ఆస్పత్రులకు మాత్రమే పరిమితమైన ఆరోగ్యశ్రీ సేవలను 2,513 ఆస్పత్రులకు విస్తరించడం జరిగిందన్నారు. అలాగే విజయవాడ నగరంలో 29 ఆస్పత్రులలో ప్రస్తుతం పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్య ఆసరా కింద రోగులకు ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు.

### అభాగ్యులకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా భరోసా కల్పిస్తోందని మల్లాది విష్ణు అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాది కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సెంట్రల్లో ఇప్పటివరకు 2,243 మందికి రూ. 12 కోట్ల ఒక లక్షా 46 వేల 91 రూపాయలకు సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. 211 మందికి రూ. 3 కోట్ల 41 లక్షల 56 వేల 720 రూపాయలకు సంబంధించి ఎల్ఓసి పత్రాలను అందించినట్లు చెప్పారు. మొత్తంగా రూ. 15 కోట్ల 77 లక్షల 87 వేల 811 లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. అలాగే ప్రమాదాలు, విపత్తుల సమయంలో బాధిత కుటుంబాలను మానవీయ కోణంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆదుకుంటోందని మల్లాది విష్ణు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నందమూరి నగర్ కు చెందిన చుండూరు వెంకటేశ్వరరావు(44) కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందజేసినట్లు చెప్పారు. సూర్యలంక బీచ్ లో సముద్ర స్నానానికి వెళ్లి చనిపోయిన ఆరుగురు యువకుల కుటుంబాలకు సైతం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఒక్కో కుటుంబానికి రూ. 3 లక్షల చొప్పున రూ. 18 లక్షల విలువైన చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. 58వ డివిజన్ కు చెందిన తోట పవన్ కళ్యాణ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు మద్రాస్ నగరంలో సముద్రంలో మునిగి చనిపోతే.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే రూ. 5 లక్షల ఆర్థిక సాయం కుటుంబానికి అందేలా చూడటం జరిగిందన్నారు. అలాగే విధులు నిర్వహిస్తూ ఎలక్ట్రిక్ షాక్ కు గురై మృతి చెందిన పఠాన్ అయూబ్ ఖాన్, మద్దాలి సాయి లోకేష్ కుటుంబాలకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఆఫ్ ఏపీసీపీడీసీఎల్ తో మాట్లాడి రూ. 5 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేయించినట్లు తెలియజేశారు. పేదలు, అభాగ్యులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పునరుద్ఘాటించారు. అటువంటి ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలందరూ నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా పిలుపునిచ్చారు.

## ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహనతో విధులు నిర్వర్తించాలి

- చిత్తశుద్ధి, అంకితభావంతో పాటు నిష్పక్షపాతంగా పోలింగ్ నిర్వహించాలి
- మాక్ పోలింగ్ నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలి
- పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు





**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారులు (పీవో), సహాయ ప్రిసైడింగ్ అధికారుల (ఏపీవో) పాత్ర కీలకమని.. వీరు ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహన పెంచుకొని చిత్తశుద్ధి, అంకితభావంతో నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. శనివారం విజయవాడ పీబీ సిద్దార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమం జరిగింది. అదే విధంగా లయోలా కళాశాలలో విజయవాడ తూర్పు నియోజకవర్గానికి సంబంధించి పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు (ఏఎల్ఎంటీ) ద్వారా జరుగుతున్న రెండో దశ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ డిల్లీరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్, వీడియోల ప్రదర్శన ద్వారా వివిధ అంశాలపై ట్రైనర్లు శిక్షణ ఇస్తున్న తీరును పరిశీలించారు. పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ కేంద్రానికి వెళ్లిన తర్వాత నిర్వహించాల్సిన విధులను వివరించారు. వివిధ అంశాలపై పీవోలు, ఏపీవోల అవగాహన స్థాయిని కలెక్టర్ పరీక్షించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యేందుకు అవకాశముంది? వాటిని అప్పటికప్పుడు ఎలా అధిగమించాలనే దానిపై మార్గనిర్దేశం చేశారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్‌ల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను స్వయంగా క్షుణ్నంగా వివరించారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి రెండు బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉన్నందున ప్రత్యేకంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నిర్వర్తించాల్సిన విధుల గురించి క్రమశిక్షణతో తెలుసుకొని.. ఆత్మవిశ్వాసంతో పోలింగ్ ప్రక్రియకు సిద్ధమవాలన్నారు. మాక్ పోల్ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్‌కు 90 నిమిషాల ముందు నిర్వహించాల్సిన మాక్‌పోల్, మాక్‌పోల్ స్లిప్స్ సీలింగ్, ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్, టెండర్డ్ ఓట్, ఛాలెంజ్డ్ ఓట్, పీవో డైరీ, పీవో రిపోర్ట్, రిసీవింగ్ సెంటర్‌లో అందించాల్సినవి.. ఇలా వివిధ అంశాలపై సమగ్రంగా వివరించారు. పీవో, ఏపీవోలు నిర్వహించాల్సిన వివిధ ఫారాలు, రిజిస్టర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ విధులను విజయవంతంగా పూర్తిచేసేందుకు అవసరమైన అవగాహన పెంపొందించుకునేందుకు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- సాధారణ ఎన్నికల జిల్లా పరిశీలకురాలు మంజురాజపాల్ పిలుపు



**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విని యోగించుకోవాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు మంజు రాజపాటిల్ పిలుపునిచ్చారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన సదస్సును శనివారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మంజురాజపాల్ మాట్లాడుతూ కొత్తగా ఓటర్లుగా చేరిన విద్యార్థులు ఓటు వేయటాన్ని బాధ్యతగా గుర్తించాలన్నారు. ఇప్పటి వరకూ కౌమర దశలో ఉన్న విద్యార్థులు ఓటు హక్కు రావటంతో బాధ్యతయుతమైన పౌరులుగా మారారని చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకోవటం బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే మంచి వ్యక్తులను ఎన్నుకోవటం, ప్రజాస్వామ్యాన్ని కాపాడినవారమవుతామని వివరించారు. ఎన్నికల రోజును పండుగగా జరుపుకోవాలన్నారు. విద్యార్థులు తమతో పాటుగా చుట్టు ఉన్న సమాజాన్ని సైతం ఓటు విషయంలో జాగృతం చేయాలని సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించగా పశ్చిమ నియోజకవర్గం రిటెర్నింగ్ ఆఫీసర్ కిరణ్మయి, అసిస్టెంట్ రిటెర్నింగ్ ఆఫీసర్ సోమశేఖరరెడ్డి, స్వీప్ నోడల్ ఆఫీసర్ యు శ్రీనివాసరావు, జిల్లా అసిస్టెంట్ రిటెర్నింగ్ ఆఫీసర్ చంద్రబోసు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు ఎన్ సాంబశివరావు, డీ పవన్‌కుమార్, కల్మబేగం, శాంతిబాబు తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికల అభివృద్ధికి స్థలాలు నిధులు కేటాయిస్తాం

### –తిరువూరు వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్



**విస్సన్నపేట మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు నియోజవర్గ పరిధిలో కొన్ని గ్రామాలలో స్మశాన వాటికలు సౌకర్యవంతంగా లేక పలు సామాజిక వర్గాల వారు ఇబ్బందులకు గురి అవుతున్నారని తాము అధికారంలోకి రాగానే స్థలాలు ,నిధులు కేటాయిస్తామని తిరువూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ తెలిపారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ తదితర మతాలకు చెందిన వారిలో కొందరికి దీర్ఘకాలంగా భూమి అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారన్నారు . హిందూ స్మశాన వాటికలలో వాటర్ ,కర్మల భవనం, అస్థికల బాక్సులు కొరత ఉన్నట్లు తెలిసిందన్నారు. వారు పడుతున్న ఇబ్బందులను మిత్రుల ద్వారా తాను గ్రామాల వారీగా సమాచారాన్ని ఇప్పటికే తీసుకోవడం జరిగింది అని మీడియా సమావేశంలో చెప్పారు. ఎలక్ట్రికల్ శవ దహన యంత్రాలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు

## జర్నలిస్టులకు ఘన సన్మానం

- ఆర్యవైశ్య సంఘం నాయకులు



**పొదలకూరు మే 04 (వార్తాప్రభ)** పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రపంచ పత్రిక స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జర్నలిస్టులను సత్కరించుకోవడం సంతోషంగా వుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే వారు జర్నలిస్టులని అన్నారు. సమాజంలో జరిగే అవినీతిని ప్రశ్నిస్తూ నవ సమాజ నిర్మాణానికి ప్రతి జర్నలిస్టు పాటుపడతారని వారు అన్నారు. తమ కమ్యూనిటీ తరపున ఏ కార్యక్రమాలు నిర్వహించినా వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులందరూ చేదోడు వాదోడుగా వుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ గౌరవ అధ్యక్షులు చిట్లూరు వెంకట సుబ్రమణ్యం, నెల్లూరు రూరల్ జిల్లా అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య నెల్లూరు రూరల్ వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ నెల్లూరు రూరల్ యువజన విభాగం అధ్యక్షులు రాజా సురేంద్ర, పొదలకూరు మండల పట్టణ అధ్యక్షులు తన్నీరు సురేష్ బాబు పొదలకూరు పట్టణ అధ్యక్షులు గుర్రం మీరా మధు పొదలకూరు యువజన విభాగం అధ్యక్షులు పైడా కామేశ్వర రావు పిన్నెల ప్రభాకర్ కృష్ణం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోలుకున్న ఎమ్మెల్యే డిఎన్ఆర్ హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్

**కైకలూరు మే 4 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు శుక్రవారం ఉదయం అనారోగ్యానికి గురై విజయవాడ ఆయుష్ ఆస్పటల్ లో శిక్ష పొందారు ఆరోగ్యం కుదుటపడి ఈరోజు డిశ్చార్జ్ అయ్యారు. ఎమ్మెల్యే డిఎన్ఆర్ ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఆయుష్ హాస్పిటల్ నుండి ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు. డిశ్చార్జికి ముందు ఎమ్మెల్యే డిఎన్ఆర్ ని కలవడానికి ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్, కైకలూరు నియోజకవర్గం వైసీపీ శ్రేణులు ఆసుపత్రిని సందర్శించారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైసీపీలో చేరిక

**హిందూపురం మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హిందూపురం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్, ఆదిమూర్తి, అమానుల్లా, సమీవల్ల, గంగాధర్ లు శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో తమ సంస్థ కల్పించలేదని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులవై కాంగ్రెస్ పార్టీ విడి వైసీపీలో చేరినట్లు తెలిపారు. వీరికి ముఖ్యమంత్రి జగన్ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు.

## రత్నాల సరాలు




కడుపు గనుక కాలితే
రైతు విలువ తెలుస్తుంది
అపజయం ఎదురైతే
గెలుపు గుర్తుకొస్తుంది
ప్రశ్నించే గొంతున్న
సమాధానమొస్తుంది
కష్టించే మనసున్న
భవిష్యత్తు మెరుస్తుంది
మేధస్సును వాడితే
అభివృద్ధి జరుగుతుంది
కలతలన్ని వీడితే
గుండె బరువు తగ్గుతుంది
మనసును అదుపు చేస్తే
సమస్తం వశమవుతుంది
ప్రతిభను చూపగల్గితే
లోకం సలాం చేస్తుంది

**-గద్వాల సోమన్న**
9966414580

# జిల్లాలో సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

● ఫారం-12 దరఖాస్తు చేసిన ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాం ● ఓపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం కేంద్రీకృత ఫెసిలిటేషన్ సెంటర్‌కు రానవసరం లేదు ● ఓపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది వారి నివాస నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చు ● జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు కేటాయించబడిన అధికారులు, ఉద్యోగుల్లో ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసిన అధికారులు, ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని.. పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో సజావుగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శనివారం కలెక్టర్ డిల్లీరావు పరిశీలించి ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం-12 దరఖాస్తు సమర్పించిన సుమారు 23 వేల మందికి పైగా అధికారులు, సిబ్బందికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బందికి వారికి ఓటు హక్కు ఉన్న నియోజకర్గానికి సంబంధించిన రిటర్నింగ్ అధికారి వద్ద ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ వారికి ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్నట్లయితే అలాంటి వారి నుంచి ఫారం-12 తీసుకొని సంబంధిత జిల్లా ఎన్నికల అధికారుల ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను సమీకరించి.. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఏర్పాటుచేసిన కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు వారు ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు కేటాయించబడిన నియోజకవర్గంలో ఎన్నికల విధులపై 4, 6 తేదీల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. శిక్షణ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఓపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం కేంద్రీకృత ఫెసిలిటేషన్ సెంటర్‌కు రానవసరం లేదని.. ఈ సిబ్బంది వారి నివాస నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సూచించారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉద్యోగులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించేందుకు సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులు వారి ఎపిక్ కార్డు, గుర్తింపు కార్డులను ఎన్నికల అధికారులు పరిశీలించిన అనంతరం వారికి సంబంధించిన నియోజకవర్గం ఓటర్ బ్యాలెట్ పేపర్‌ను అందజేయడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్, ఫారం-13ఏ, ఫారం-13బీ, ఫారం-13సీ, ఫారం-13డీలను వినియోగించుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి



వివరిస్తారన్నారు. తొలిరోజు ప్రశాంత వాతావరణంలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్ల పరిశీలనలో కలెక్టర్ వెంట డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా సమన్వయ అధికారి అనూరాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డి.వెంకటరమణ, డీఈవో యూవీ సుబ్బారావు కలెక్టరేట్ పరిపాలనా అధికారి సీ హెచ్. నాగలక్ష్మి దితరులు ఉన్నారు.

## నవ్యాంధ్ర ప్రదేశ్ కి ప్రత్యేక హెూదా, రాజధాని కోసం జైభారత్ పోరాటం

● దగాపడి చీకట్లో కునారిల్లితున్న ఏపీకి బ్యాటరీ టార్చ్ తో వెలుగు ● ప్రత్యేక హెూదా, అమరావతి ఎందుకు తేలేకపోతున్నారు? ● ప్రధాని మోదీ వచ్చి కొత్తగా ఏం చెపుతారు? ● చంద్రబాబు, పవన్ ఏం వంత పాడుతారు? ● ఎండు చేప పండుకప్ప ఎండు రొయ్యాలు ఎండు మిర్చి టమోటా పచ్చి మిర్చి ములక్కాయల వ్యాపారులు ఎవ్వరిని వదలని పోతిన రాము ● దిక్కు మొక్కు లేని రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం



**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యంగా జై భారత్ నేషనల్ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము) ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎండు చేపల వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు ఎవ్వరిని వదలకుండా ఆయన ప్రచారం జరుగుతోంది. ప్రత్యేక హెూదా, రాజధాని కోసం జైభారత్ పోరాటం చేస్తోందని, గడచిన ప్రభుత్వాలు రెండూ ఈ విషయంలో ప్రజల్ని మోసం చేశాయని జైభారత్ నేషనల్ పార్టీ విజయవాడ పశ్చిమ అభ్యర్థి పోతిన వెంకట రామారావు అన్నారు. గత పదేళ్ళుగా దగాపడిన ఏపీకి బ్యాటరీ టార్చ్ వెలుగు ఇపుడు అత్యవసరమని చెప్పారు. విజయవాడ గాంధీ పార్కులో శనివారం ఉదయమే పోతిన రాము వాకర్స్ ని కలిసి, బ్యాటరీ టార్చ్ కి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్కులో సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రధాన పార్టీల వారు ప్రత్యేక హెూదా, అమరావతి ఎందుకు తేలేకపోతున్నారని ప్రశ్నించారు. అమరావతి రాజధానికి స్వయంగా శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ, ఇపుడు విజయవాడకు బీజేపీ, ఎన్డీయే అంటూ వచ్చి కొత్తగా ఏం చెపుతారని ప్రశ్నించారు. ప్రధానికి చెరో పక్క చంద్రబాబు, పవన్ చేరి ఏం వంత పాడుతారని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, నిర్దిష్టరైల్వే జోన్, ఏపీ వెనుకబాటుతనం, అభివృద్ధి వంటి అంశాలపై ఎవరిని నిందిస్తారన్నారు. ఎన్.డి.ఎ.కు నిజంగా బలం ఉంటే, ఏపీ పర్యటనలోనే ప్రధాని మోదీ ఇక్కడి సమస్యలన్నింటికీ పరిష్కారం చూపి, ఇక్కడి నుంచి కదలాలని పోతిన రాము పేర్కొన్నారు.

**వన్ టౌన్ ని మోడల్ నియోజకవర్గంగా మారుస్తా** వస్త్ర వ్యాపారానికి, ఐరన్, హెూల్ సేల్ వ్యాపారాలకు కూడలి అయిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని మోడల్ గా మార్చేందుకు జైభారత్ ప్రణాళికతో కృషి చేస్తుందని పోతిన రాము చెప్పారు. నగరంలో పాదయాత్ర సందర్భంగా ఆయన మర్వాడీలు ఇతర వ్యాపారవర్గాల వారిని కలిసి, తన మేనిఫెస్టోని వివరించారు. తాము వన్ టౌన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతోపాటు, కాళేశ్వరరావు మార్కెట్, వస్త్రలత, సామారంగన్ చౌక్ లలో వ్యాపారులకు కనీస వసతులు కల్పిస్తామని చెప్పారు. తాగునీరు, పారిశుధ్యం, టాయిలెట్ వంటి కనీస వసతులు కరువై వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని పోతిన రాము చెప్పారు. త్వరలో జైభారత్ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ పశ్చిమలో పాదయాత్ర చేస్తారని, ఇక్కడి సమస్యలపై ప్రస్తావిస్తారని పోతిన రాము తెలిపారు.

## కనిగిరి టిడిపిలో వరుస చేరికలతో ప్రవాహంలో వలసల పర్వం



**కనిగిరి మే 4 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వలసలు ప్రవాహంలా కొనసాగుతున్నాయి. శనివారం నియోజకవర్గంలోని 90 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. పామూరు మండలం ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, యారవ ప్రసాద్ రెడ్డి, తెరజాల ప్రసాద్ సారథ్యంలో మోపాడు గ్రామానికి చెందిన 8 కుటుంబాలు, వెలిగండ్ల కు చెందిన పది కుటుంబాలు, మాజీ సర్పంచ్ చౌడారెడ్డి, సింగల రెడ్డి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు బ్రహ్మయ్య తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కనిగిరి మున్సిపాలిటీ మంగ మన్యం కి చెందిన 21 కుటుంబాలు, సి ఎస్ పురం మండలం వెంగనగుంట గ్రామం నుంచి పిడుగు బాబురావు, వాకా సత్యనారాయణ నేతృత్వంలో 21 కుటుంబాలు, కనిగిరి మునిసిపాలిటీ 11వ వార్డు దేవాంగ నగర్ కి చెందిన 27 కుటుంబాలు, కనిగిరి పట్టణానికి చెందిన మల్లాల సాయికుమార్ వైసీపీని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## హసనాపురంలో టిడిపి కూటమి ఇంటింటి ప్రచారం

**ఏఎస్ పేట మే 04 (వార్తాప్రభ)** మండలంలోని హసనాపురం గ్రామములో ఎన్డిఏ కూటమి తరుపున ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆనం రామ నారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి ఇరువురి గెలుపు కోసం అనుమ సముద్రంపేట బీజేపీ మండల అధ్యక్షులు కల్లూరు చెంచులు రెడ్డి టిడిపి నాయకులు కల్లూరు రవీంద్రరెడ్డి కార్యకర్తలుతో కలసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులు సైకిల్ గుర్తు మీద ఓటు వేసి అఖండ మెజారిటీ సాధించే దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే మానవ రామనారాయణ రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే ఆత్మకూరు ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ప్రజలకు వివరించారు. బ్యాలెట్ నమూనా పత్రాలను చూపించి ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఇంటింటి ప్రచారంలో టిడిపి కూటమి బిజెపి జనసేన తో కలిసి ముందుకు సాగాలని అందరికీ సూచించారు.



## ప్రజలే కాదు..జగన్ తో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విసిగిపోయారు

● విజయవాడ టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
● వైసిపి వీడిన సిటీ జనరల్ సెక్రటరీ ముత్యం ముణెమ్మ
● ఎన్టీఆర్ భవన్ లో పసుపు కండువా కప్పుకున్న ముణెమ్మ
● ముణెమ్మకి మద్దతుగా వైసిపి వీడిన 200 మంది నాయకులుకార్యకర్తలు టిడిపిలోకి



**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఒక్కఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్ కక్షపూరిత రాజకీయాలు, నియంతృత్వ పాలనతో ప్రజలే కాదు..వైసిపి నాయకులు, కార్యకర్తలు విసిగిపోయారు.అంతే కాదు రాష్ట్రాన్ని దోచుకుతినటం తప్ప, అభివృద్ధి చేయడనే విషయం అర్థమైంది. అందుకే జగన్ ను ఓడించేందుకు, రాష్ట్రాభివృద్ధి కాంక్షించి చంద్రబాబును గెలిపించుకునేందుకు వైసిపి కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో పశ్చిమనియోజకవర్గం 38వ డివిజన్ నుంచి వైసిపి వీడి తెలుగుదేశంపార్టీలోకి శనివారం భారీ చేరికలు జరిగాయి. తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు నేతృత్వంలో, టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ సమక్షంలో వైసిపి సిటీ జనరల్ సెక్రటరీ ముత్యం ముణెమ్మ టిడిపి లో జాయిన్ అయ్యారు. ముత్యంమణెమ్మకు మద్దతుగా పల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 200 మంది వైసిపి కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి కేశినేని శివనాథ్, బొమ్మసాని సుబ్బారావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మీ అందరి రాకతో తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గంలో మరింత బలపడిందన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా సుజనా చౌదరితోపాటు తోడుగా అండగా నిలబడతానని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. మంచి ప్రభుత్వాన్ని గెలిపించుకుని కలల రాజధాని అమరావతి నిర్మించుకుందామని తెలిపారు. లి బొమ్మసాని సుబ్బారావు మాట్లాడుతూ జగన్ కి అమరావతిని రాజధాని నిర్మించటం ఇష్టం లేదు. అందుకే మేనిఫెస్టోలో కూడా మూడు రాజధానులంటూ మాట్లాడాడు. మనకు అమరావతి కావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించుకోవాలన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు రెండు ఓట్లు ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరికి కమలం గుర్తు పై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా,38వ డివిజన్ ప్రెసిడెంట్ పితాని పద్మ, డివిజన్ సెక్రటరీ సురభి బాలు, పశ్చిమ నియోజకవర్గ బిసి సెల్ ఉపాధ్యక్షులు చింతపల్లి సత్యం, మాజీ కార్పొరేటర్ షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి .. మీ సేవకుడిగా మీకు సేవలు అందిస్తా

● కైకలూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్.

**ముదినేపల్లి ఏప్రిల్ 4 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ ముదినేపల్లి మండలం, వాడవల్లి పంచాయతీ పరిధిలో వి. రావిగుంట, కైకలూరు మండలం, తామరకొల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ, ఆశీర్వదించండి మీ సేవకుడిగా మీకు సేవలు అందిస్తా అని అన్నారు. కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి





మండలం వాడవల్లి పంచాయతీ పరిధిలో వి.రావిగుంట, వాడవల్లి గ్రామాల్లో విజయీభవ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని 30 కుటుంబం బొడ్డు నోబుల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తాను, గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, ముఖ్యంగా మీకు కావలసిన త్రాగునీరు, సిసిరోడ్డు వంటి వాటిపై దృష్టి పెట్టి ప్రతి గ్రామాన్ని నా సొంత గ్రామాల్లా భావించి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామం మీ వెంటే ఉంటుందని, మేమంతా మీ నాయకత్వం కావాలి అని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిపిఎం సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు బొడ్డునోగుల అభిమానులు పాల్గొన్నారు.

## సుజనా చౌదరికే రెల్లి సామాజిక వర్గం మద్దతు

రెల్లి కుల నాయకులు మాదుగుల నాగమల్లేశ్వరరావు స్పష్టం



**విజయవాడ పశ్చిమ మే 4: (వార్తా ప్రభ ప్రతినిధి)**రెల్లి కులస్తులు పడుతున్న ఇబ్బందులు, సమస్యలపై స్పందించిన ఎన్డీఏ కూటమి బిజెపి పశ్చిమ అభ్యర్థి సుజన చౌదరికే తమ మద్దతు తెలుపుతున్నట్టు ప్రముఖ న్యాయవాది, రెల్లి కుల రాష్ట్ర నాయకులు మాదుగల నాగమల్లేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలోని రెల్లి కులస్తులందరూ కూటమి అభ్యర్థులను బలపరచాలని విజ్ఞప్తి చేశారు. శనివారం కేజీ మార్కెట్ లోని తన కార్యాలయంలో నాగ మల్లేశ్వర రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుజనా చౌదరి దృష్టికి తమ కులస్తుల పడుతున్న ఇబ్బందులు వివరించామని, రెల్లి కులస్తుల అభివృద్ధికి, రెల్లిభవనం కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని కోరామని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని, అందుకే సుజనా చౌదరికి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రెల్లి కులస్తులు అభివృద్ధి చెందాలంటే సుజనా చౌదరి గెలుపు అవసరమని అన్నారు. విజయవాడ పశ్చిమ అభ్యర్థి సృజనా చౌదరికి కమలం గుర్తుకు, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేసునేని చిన్నికి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని రెల్లి సామాజిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. అగ్నికుల క్షత్రియుల గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

## కైకలూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని

**కలిదిండి మే 4 (వార్తా ప్రభ)** అగ్నికుల క్షత్రియ గ్రామాల మౌలిక వసతులకు కృషి చేస్తానని మాజీ మంత్రి కైకలూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్



అన్నారు. కలిదిండి కళ్యాణి ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నియోజవర్గ అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అగ్నికుల క్షత్రియ సంఘీయులందరూ ఐక్యతతో పనిచేసి ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలో రాగానే అగ్నికుల క్షత్రియ గ్రామాలకు త్రాగునీరు,రోడ్లు తదితర సమస్యలను పరిష్కారానికి తన వంతు కృషి చేసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అగ్నికుల క్షత్రియ మత్స్యకార గ్రామాలకు న్యాయం జరిగిందని,ఆదరణ పథకం కింద వలలు, పడవలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, స్వచ్ఛ ఆంధ్ర మాజీ వైస్ చైర్మన్ సిఎల్ వెంకట్రావు, అగ్నికుల క్షత్రియ నాయకులు సంఘాని గంగాధరరావు, నాగిడి వీరబ్రహ్మం, తిరుమణి శశిదేవి, కొల్లాటి మారాజు, కొల్లాటి సత్యనారాయణ, మోకా వెంకటేశ్వరరావు ,ఒడుగు గోపాలం, నడకుదుటి గణపతి, సన్యాసిరావు కొల్లాటి నాగరాజు, చింత దుర్గారావు, కానుకొల్లు రాంబాబు, అల్లూరు సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు

## మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి-ఎమ్మెల్యే మాధవరం

**కూకట్ పల్లి మే 4 (వార్తాప్రభ):**కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని అల్లాపూర్ డివిజన్ సున్నం చెరువు పార్క్ తదితర ప్రాంతాల్లో పర్యటించి రాగిణి లక్ష్మారెడ్డి విజయానికి వచ్చారని చెప్పారు. అనంతరం ముఖ్య నాయకులతో మల్కాజిగిరి బి.ఆర్.ఎస్. పార్టీ యం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కొరకు వాకర్స్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ సబిహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య,వీరా రెడ్డి,నూర్ తదితరులు పాల్గున్నారు.





# 46వ డివిజన్లో ఎంపీ కేశినేని చిన్ని,ఎమ్మెల్యే సుజనా చౌదరి ని గెలిపించండి

- యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ అధ్యక్షుడు అప్పికట్ల జవహర్ పిలుపు

**విజయవాడ పశ్చిమ, మే 4: (వార్తా ప్రభ ప్రతినిధి)** రానున్న ఎన్నికల్లో విజయవాడ ఎంపీగా కేశినేని శివనాద్ (చిన్ని)ని, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే గా బిజెపి అభ్యర్థి యలమంచిలి సుజనా చౌదరిని గెలిపించాలని కోరుతూ స్థానిక 46 డివిజన్లో యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్ ప్రచారం నిర్వహించారు. శనివారం సాయంత్రం డివిజన్లోని ముస్లిం మైనారిటీ మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఈ మేరకు ఆయన కేశినేని చిన్ని , సుజనా చౌదరి లను గెలిపించడం ద్వారా విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసుకోవాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయంతోనే విజయవాడ నగరాభివృద్ధి సాధ్యమని జవహర్ చెప్పారు. విజయవాడ నగరాన్ని, ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం అభ్యర్థులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. సహేరా,ఎస్కే బాజీ ,ఎస్ కే షకీరా, ఎస్కే లల్లి ,ఎస్కే పప్పీ తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని కిట్టు నోరు అదుపులో పెట్టుకో

**– టీడీపీ రాష్ట్ర నాయకుడు చింతాడ బ్రహ్మానంద రావు**

**ఇబ్రహీంపట్నం, మే 4 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కడప ఫ్యాక్షనిజాన్ని తలపించేలా పేర్ని కిట్టు అనుచరులు దాడులు చేయడం గర్హనీయమని టీడీపీ రాష్ట్ర నాయకుడు చింతాడ బ్రహ్మానంద రావు అన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటకు ముందు నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనార్టీ అంటుంటే, మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టు ఆచరించకుండా మహిళలపై, ఇళ్లపై రౌడీ మూకలతో దాడి చేయిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రశ్నించిన, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన తమపై దాష్టీకాన్ని, రౌడీయిజాన్ని చేస్తున్నారని ఆరోపించారు. సీఎం బీసీలకు పెద్దపీట వేస్తానంటుంటే ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కిట్టు బీసీలపై దాడులకు తెగబడటం




హేయమైన చర్య అన్నారు. గత రెండు రోజుల క్రితం కర్రి మహేష్ ఇంటిపై పేర్ని కిట్టు అనుచరులు దాడులకు పాల్పడటాన్ని ఖండించారు. మహేష్ భార్య హేమలతను కాళ్లతో తన్ని కర్రలతో, రాళ్లతో దాడులకు దిగడం కడప ఫ్యాక్షనిజాన్ని తలపిస్తున్నట్లు ఉందన్నారు. ఎన్నికల సమయంలో నిబంధనలు తుంగలో తొక్కి రాజారెడ్డి పాలన అంటే ఇలా ఉంటుందని చూపించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓటమి భయంతో చిల్లర చేష్టలతో అల్లరిమూకలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. దీనిపై ఎన్నికల కమిషన్, మానవ హక్కుల సంఘం, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సోషల్ మీడియా కో – ఆర్డినేటర్ కాకుమాను వెంకట వేణు, సీనియర్ నాయకులు ఎగందుల రాజశేఖర్, సాధికార సమితి నాయకులు డాక్టర్ వరదా మధు భాస్కరరావు, ఎల్లంపల్లి రామ్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ బస్తీ దావఖాన కార్నర్ మీటింగ్ లో బిజెపి నేత రవి కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి, మే 4 (వార్తాప్రభ):** సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ భారతీయ జనతా పార్టీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పలు ప్రాంతాలలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి జనాలను చైతన్య పరుస్తూ దేశానికి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న రవి కుమార్ యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశము మొత్తం నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడానికి సంకల్పించిందన్నారు. ఆయన నాయకత్వంలోని భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా అభివృద్ధి చెందిందని, 2047 నాటికి ప్రపంచంలో అగ్రరాజ్యంగా భారతదేశం ఆవిర్భవించబోతుందని రవి కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నుంచి 2 లక్షల భారీ మెజారిటీతో తనను ప్రజలు గెలిపించబోతున్నారని బిజెపి నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి ఆ మెజార్టీని భారీగా పెంచాలని సూచించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో ఇకపై భవిష్యత్తు లేదని రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తెలంగాణలోని ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ కేశవరావు, అధ్యక్షులు భూపాల్ రెడ్డి, అరుణ్ ,రాజారెడ్డి,పర్వతాలు యాదవ్,బాలు యాదవ్, సాయి ,మురళి,శ్రీకాంత్ యాదవ్, గోవర్ధన చారి,రమేష్ యాదవ్, రఘునాథ్,సిద్దయ్య ,హనుమంతరావు, రవికుమార్,పవన్,కవిత తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమకు నియోజకవర్గ ప్రజలకు నేనే ముఠామేస్త్రిని

- అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తా
- ముఠా కార్మికులకు ఎన్డీయే కూటమి పశ్చిమ ఎమ్మెల్యే బీజేపీ సుజనా భరోసా



**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ముఠా కార్మికులకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి దుయ్యబట్టారు. తనను గెలిపిస్తే ముఠా కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటానని సుజనా చౌదరి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల వస్త్రలతను సుజనా సందర్శించారు. ముఠా కార్మిక నాయకుడు చీపుళ్ళ సత్యనారాయణ ముఠా కార్మికులు సుజనాకు స్వాగతం పలికారు. కార్మికులతో మమేకమై వారి బాగోగులు అడిగి



తెలుసుకున్నారు. ముఠా కార్మికులు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఠా కార్మికుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం విస్మరించిందని, విశ్రాంతి భవనం, మరుగుదొడ్లు లేకపోవడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. ముఠా కార్మికుల కోసం విశ్రాంతి భవనాన్ని మరుగుదొడ్లను నిర్మించే బాధ్యత తాను తీసుకుంటానని సుజనా హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని, ముఠా కార్మికుల సంక్షేమాన్ని వెల్లంపల్లి తుంగలో తొక్కి అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచారని సుజనా మండిపడ్డారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాల మీద అవగాహన కల్పించి అమలు చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్మికుల పిల్లల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఐరన్ యార్డ్ కృష్ణవేణి మార్కెట్ ప్రాంతాలను సందర్శించి కార్మికుల కష్టాలను తెలుసుకున్నానన్నారు. ముఠా కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. విద్య వైద్యం మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తానని వివరించారు. పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి కార్మికుల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తానని కార్మికులందరూ అండగా నిలబడి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుజనాను గెలిపించుకుంటే, పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని, అందరం అండగా నిలబడాల్సిన సమయం వచ్చిందని భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తాడి శకుంతల, బీజేపీ సీనియర్ నాయకులు పైలా సోమి నాయుడు, టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, ఓబీసీ జనరల్ సెక్రటరీ కిలారి శ్రీనివాస్, బేవర శ్రీను పిల్ల కృష్ణ ప్రసాద్, భారీ సంఖ్యలో ముఠా కార్మికులు హాజరయ్యారు.

# నగర వాసులకు ఇక వేసవిలో వినోదాలు విందే విందు

- సందర్శకులను ఆకట్టుకుంటున్న చార్మినార్ ఎగ్జిబిషన్
- లాంఛనంగా ఎగ్జిబిషన్ ప్రారంభం



**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలోని భావానిపురం పున్నమి ఘాటు వద్ద కృష్ణా నదీ తీరాన బబ్బూరి గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన చార్మినార్ ఎగ్జిబిషన్ ను ప్రముఖ వ్యాపారవేత్త బబ్బూరి భూపాల్ లాంఛనంగా ప్రారంభించారు. చార్మినార్ ముఖద్వారంతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. తమిళనాడు కు



చెందిన కళాకారులు సుమారు 400 మంది 50 రోజుల పాటు శ్రమించి చార్మినార్ నమూనా ను అందంగా తీర్చిదిద్దారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటైయిన్, సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపారు. ఆటవిడుపు కోసం జైంట్ విల్, మేరి కొలంబస్ ,బ్రేక్ డాన్స్ ,డ్రాగన్ ట్రైన్, ఇండియన్ టొరాటోరా, ఇటాలియన్ ఐటమ్స్ వంటి ప్రత్యేకమైన ఆట వస్తువులు ఉన్నాయి. మహిళల కోసం బెంగాలీ కాటన్, శారీస్, లక్నో సారీస్, నైటీస్ ,కాస్మోటిక్ ,గాజులు అనేకమైన ఆటోబొమ్మలు, హ్యాండ్లూమ్స్ మరియు హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, అనేక రకాల ఫుడ్ స్టాల్స్ ఎగ్జిబిషన్లో అందుబాటులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు పోతుల కృష్ణ అయ్యప్ప మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని,ఇక నుండి నగర వాసులకు సందడే సందడిని,వినోదాల విందే అని తెలిపారు. చారిత్రాత్మకమైన చార్మినార్ ను చూసేందుకు హైదరాబాద్ వెళ్లకుండా విజయవాడ బబ్బూరి గ్రౌండ్ లో ఆ నమూనాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజయవాడ నగర ప్రజలు ఈ ఎగ్జిబిషన్ ను సందర్శించాలని ఆయన కోరారు. తదనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి భూపాల్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో సందర్శకుల కోసం చార్మినార్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. హైదరాబాద్ లో చార్మినార్ ఏ తరహాలో ఉంటుందో అదే తరహాలో ఇక్కడ ఏర్పాటు చేసిన చార్మినార్ నమూనా విశేషంగా ఆకట్టుకుటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి గారు చేయగలిగింది చెప్తారు చెప్పిందే చేస్తారు

- రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్ మోహన్ రెడ్డి గారికి ఫ్యాన్ గుర్తుపై 2 ఓట్లు వేయాలి.
- పేద ప్రజలు ఆనందంగా ఉండాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి.
- పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తోనే సాధ్యం.
- ప్రజల ముఖం చూడని వారు, ప్రచారానికి రానివారు ప్రజా సమస్యలను పరిష్కరిస్తారా?
- బిజెపి మేనిఫెస్టో ఎక్కడ? కూటమి మేనిఫెస్టోని బిజెపి అగ్ర నాయకత్వం ఎందుకు అంగీకరించడం లేదో కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనా చౌదరి సమాధానం చెప్పాలి.
- వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ కు చెందిన వ్యాపారస్తులు ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేస్తే ఏ పి ప్రజలు తెలంగాణ వారికి ఓట్లు వేయలా అంటూ వైసీపీ నాయకులు



పోతిన వెంకట మహేష్ అన్నారు.లేని గుర్తు %ు% లేని పార్టీ కోసం కొంతమంది ఆరాటం దేనికోసంతెలుగుదేశం పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోని అమలు చేయాలంటే ఏడాదికి 1,50,000 కోట్ల రూపాయలు బడ్జెట్ కావాలి.చంద్రబాబు గారు ఎక్కడి నుంచి ఎలా తీసుకొస్తారో ఎలా సంపద సృష్టిస్తారు. ప్రజలకు ముందుగా సమాధానం చెప్పాలన్నారు.2014 నుంచి 2024 వరకు చంద్రబాబు గారు ఇచ్చింది 2 ఉద్యోగాలే ఒకటి లోకేష్ కి మరొకటి వారి దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ కి.అవ్వ తాతలకు ఇంటి వద్దకు పెన్షన్ రాకుండా ఎండాకాలంలో తీవ్ర ఇబ్బందులు పెట్టేలా ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేసిన దుర్మార్గులు చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లే. 56 వ డివిజన్ కార్పొరేటర్ యలకల.చలపతిరావు తో కలిసి వైఎస్ఆర్సిపి నాయకులు పోతిన వెంకట మహేష్ పాత రాజరాజేశ్వరి పేట మణికంఠ మెడికల్స్ వద్ద వద్ద నుంచి ప్రచారం ప్రారంభించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ గారిని, ఎంపీ అభ్యర్థి కేశినేని నాని ని గెలిపించాలని పలు ప్రాంతాలలో ప్రచారం చేయడం జరిగింది.

# మేమున్నాం. నిర్భయంగా మీ మీ ఓటు హక్కును ఉపయోగించుకోండి

**ఓటర్లు కు భరోసా ఇస్తూ.....టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్**




**విజయవాడ పశ్చిమ మే 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాబోయే సాధారణ ఎన్నికల నేపథ్యంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించే విధంగా మేమున్నాం.. నిర్భయంగా ఓటు హక్కును ఉపయోగించుకొండని పోలీసులు భరోసా ఇచ్చారు. శనివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్నిర్వహించారు. సంఘ విద్రోహ శక్తుల నిర్మూలించే దిశగా పోలీస్ వారి సంసిద్ధతను తెలియజేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డీజీపీ మరియు విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డిసిపి హరికృష్ణ పర్యవేక్షణలో వెస్ట్ ఏసిపి మురళీకృష్ణ అధ్యక్షతన టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ గణేష్ నేతృత్వంలో కేంద్ర అదనపు బలగాలు మరియు పోలీస్ స్టేషన్ ఎస్. ఐ లు, సిబ్బందిని మోహరించుకొని శనివారం సాయంత్రం పంజా సెంటర్ మరియు గొల్లపాలెం గట్టు ఏరియా లలో నందు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

# ఏఎస్పేట మండల సమీపంలో రెండు బైకులు ఢీ

- ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు



**చేజర్ల మే 04 (వార్తాప్రభ)** మృతుని బంధువుల కథనం మేరకు ఆత్మకూరు నుంచి పనులు చూసుకొని స్వగ్రామమైన సంగం మండలం పెరమనకు ఏఎస్ పేట మీదుగా వెళుతున్న తుమ్మల శివ అనే యువకుడు ఫ్యాషన్ ప్రో బైక్ పై వెలుతుండగా హసనాపురం నుంచి ఏఎస్ పేటకు పల్సర్ బైక్ పై వెళుతున్న ఏ ఎస్ పేట ఎస్టీ కాలనీకి చెందిన జెసిపి ఆపరేటర్ మహేష్ బైకు బీరాపేరు వాగు సమీపంలో వేగంగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో పెరమనకు చెందిన శివ ప్రమాద స్థలంలోనే మృతి చెందారు.మహేష్ కు తీవ్ర గాయాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.సంఘటన విషయాన్ని తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మృతదేహాన్ని పరిశీలించారు.విషయం తెలుసుకున్న మృతు ని బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.కన్నీరు మున్నీరుగా విలపించారు.విషయం తెలుసుకున్న ఏఎస్పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకురుకు మృతదేహాన్ని తరలించారు.

# కార్మిక నగర్లో నీళ్లు లేక ప్రజల అవస్థలు..

- అధికారులు మా బాధలు పట్టించుకోరా..

**జవహర్ నగర్,మే,04:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని



రెండవ డివిజన్ కార్మిక నగర్ లో తాగడానికి, వాడుకోవడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే డంపింగ్ యార్డ్ దుర్వాసనతో సతమతమవుతున్న ప్రజలు, ఒక టిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే మిషన్ భగీరథ మీరు కూడా రావడం లేదు, కాలనీవాసుల సహకారంతో బోర్ నీళ్లతో ఇన్ని రోజులు సర్దుకున్నారు. కానీ ఇప్పుడు ఆ బోరు కూడా కాలిపోవడంతో నీటి కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండుతున్న ఎండల్లో ప్రజలు దాహార్తిని తీర్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎలక్షన్ లప్పుడు అన్ని పార్టీల నాయకులు వచ్చి మీ సమస్యలు తీరుస్తామని హామీలు ఇస్తున్నారే తప్ప ఆచరణలో అమలు కావడం లేదు. ఇప్పటికైనా అధికారుల స్పందించి నీటి కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉగ్ర గెలుపే ధ్యేయంగా విస్తృతంగా ప్రచార పర్వం

**కనిగిరి మే 4 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ల గెలుపే ధ్యేయంగా పామూరు పట్టణంలో టిడిపి నాయకులు షేక్ చిన్న మీరావలి, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, బూత్ కమిటీ సభ్యులు ఆర్ఆర్ రఫీ, షేక్ మస్తాన్ వలి (బడ



బచ్చా), టిడిపి శ్రేణులు శనివారం విస్తృ తంగా ప్రచార పర్వం నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తోనే సాధ్యం అని, సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ తో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో మార్పు మొదలైందని రాక్షస పాలనను అంతం చేసేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టిడిపి ప్రభుత్వం ఏర్పడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని, మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో ఐస్ క్రీమ్ పార్లర్ ను ప్రారంభించిన చైర్మన్ చలసాని



**హనుమాన్ జంక్షన్,మే 4 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ హనుమాన్ జంక్షన్ చిల్లింగ్ సెంటర్ ఆవరణ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐస్ క్రీమ్ పార్లర్ ను శనివారం కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో జిల్లా పాలకవర్గ సభ్యురాలు శనగల వెంకట శివ జ్యోతి , ట్రస్ట్ డైరెక్టర్ పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్ , సంఘ అధ్యక్షులు,సమితి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మీ కుటుంబానికి మంచి జరిగితేనే ఓటేయండి



**కంకిపాడు,మే 4 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో పాశం లక్ష్మణ స్వామి నగర్ ,బొచ్చు పేటలో కంకిపాడు పంచాయతీ పాలకవర్గం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పెనమలూరు నియోజక వర్గం వైసీపీ పార్టీ అభ్యర్థి జోగి రమేష్ ని గెలిపించాలని కోరుతూ ఇంటిం టికి వెళ్లి ఫ్యాన్ గుర్తు ఉన్న కరపత్రాలను పంపిణీ చేసి ఓటు వేసే విధానాన్ని తెలియపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాకీ రమణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పొందినవారు వారి కుటుంబానికి మంచి జరిగిందంటేనే మరలా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వాటి సభ్యులు చిట్టూరి కోటయ్య, రవి, ఇంద్రాణి, లీల వైసీపీ నాయకులు కుటుంబరావు, రాజు, రమేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు కోరిన టీటైమ్ ఉదయ్



**కాకినాడ,మే 4 (వార్తాప్రభ) :** కిరణ్ కంటి ఆసుపత్రి అధినేత,సంకురాత్రి ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ డా.సంకురాత్రి చంద్రశేఖర్ ను కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్ )మర్యాద పూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికల్లో మద్దతు కోరారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**వీరులపాడు,మే 4 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని అల్లూరు, చౌటపల్లి, గ్రామంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జగన్మోహన్ రెడ్డి పై మండిపడ్డారు .జగన్మోహన్ రెడ్డి ఋషికొండను బోడిగుండుగా మార్చారని విమర్శించారు. వైకాపా కార్యకర్తలు నాయకులు కూడా నష్టపోయే ప్రమాదం ఉందని వారి ఆస్తులు కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తుందని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టివయాక్ట్ వల్ల కేవలం జిరాక్సు మాత్రమే రైతుల వద్ద ఉంటాయని ఒరిజినల్ డాక్యుమెంట్లు ప్రభుత్వం దగ్గర ఉంటాయని, కోర్టుకు వెళ్లినా సరే ఫలితం ఉండదని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి -సౌరబ్ శర్మ



**జి.కొండూరు,మే 4 (వార్తాప్రభ) :** జిల్లాలోని అంతర్రాష్ట్ర , ఇంటర్ డిస్ట్రిక్ట్ సరిహద్దు చెక్ పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని తిరువూరు, మైలవరం విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరబ్ శర్మ అన్నారు.మైలవరం నియోజకవర్గం జి.కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగినేనిపాలెం ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టును వ్యయ పరిశీలకులు సౌరబ్ శర్మ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.చెక్ పోస్ట్ వద్ద అధికారులు నమోదు చేసే రికార్డుల ను పరిశీలించారు.స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్, వీడియో సర్వేలెన్స్ టీమ్, వాహనాల తనిఖీ తదితర ప్రక్రియ తదితర అంశాలపై ఆరాతీశారు.

## పోలీసులకు వేసవి రక్షణ ఉపకరణాలు అందజేత



**కాకినాడ,మే 4 (వార్తాప్రభ) :** ఎండనక వాననక నిత్యం ప్రతికూల వాతవరణంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు రక్షణ కల్పించేందుకు హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్, దుర్గా సోము ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు కృష్ణ ఎంపోరియం ల్యాండ్ మార్కు సంస్థల సేవలు ప్రశంసనీయం అని కాకినాడ జిల్లా పోలీసు సూపరిండెంట్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి దాతలు సమకూర్చిన టోపీలు,గ్లూకోజ్, గగూల్స్, పేస్ట్, వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ట్రాఫిక్ 2 సి.ఐ. చైతన్య కృష్ణ అధ్యక్షత వహించగా కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్' ముఖ్యఅతిధిగాను,దాతలు హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ తలాటం హరీష్, శ్రీదుర్గా సోము ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ట్రస్టీలు రాజ్ కుమార్, సోము స్వాతి, కృష్ణా ఎంపోరియం ల్యాండ్ మార్క్స్ అధినేత నానాజీ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అతిధులు తలాటం హరీస్, రాజ్ కుమార్ స్వాతి, నానాజీలు ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి,టోపీలు,గ్లూకోజ్ గగూల్స్ పేస్టు,వాటర్ బాటిల్, చేతి రుమాళ్ళను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎండనక వాననక నిత్యం ప్రతికూల వాతావరణంలో వీధుల నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ఎండ నుండి తమను తాము కాపాడుకునేందుకు అవసరమైన హ్యాట్స్ తో పాటు గ్లూజ్, గగూల్స్, వాటర్ బాటిల్, చేతి రుమాళ్ళు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన ఉపకరణాలు అందించిన దాతలు తలాటం హరీష్, రాజ్ కుమార్ స్వాతి, జాలుమూరి నానాజీ లను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అడ్మిన్ ఎం.జె.వి. భాస్కరరావు,ఎ.ఆర్. అడిషినల్ ఎస్పీ సత్యనారాయణ, డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్.బి.డిఎస్పీ. శ్రీరామకోటేశ్వరరావు, ట్రాఫిక్ 1 సి.ఐ.ఎన్.రమేష్,కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగా వెంకట శివరామకృష్ణ, ట్రాఫిక్ పోలీసు అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక గ్రామంలో నీటి సమస్య డ్రైనేజీలు, సిసి రోడ్లు అభివృద్ధి చేసి చూపిస్తా..

- యువతకు ఉపాధి కల్పిస్తా..... ● ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక.....





**నందవరం,మే 4 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం ముగతి పొనకలదిన్నె ,సోమలగూడూరు గ్రామాల ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కి జన సంద్రం లా రోడ్ షో లో స్వాగతం పలికారు. నందవరం మండలం ముగతి పొనకలదిన్నె, సోమలగూడూరు గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల తో కలిసి రోడ్ షో నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి బలపరిచిన, ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ బీసీ మహిళ అయిన నాకు మీరు నన్ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఎమ్మిగనూరు మీరందరి సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేస్తానని, రోడ్లు, డ్రైనేజీలు,వాటర్ సమస్యలు జగనన్న దృష్టికి తీసుకెళ్లి శాశ్విత పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.మీ అమూల్యమైన ఓట్లను మంచి చేసే జగనన్నకే ఓటు వేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు, ఎంపీ అభ్యర్థి అయిన బి వై రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం ఎంపీపీ లక్ష్మీదేవి . వైసిపి నాయకులు శివారెడ్డి గౌడు, సర్పంచు విరుపాక్షి రెడ్డి . నాగరాజు సర్పంచ్ పావని గోపాల్ రెడ్డి రామచంద్రారెడ్డి సోమల గూడూరు వెంకటేష్ రెడ్డి ప్రకాష్ రెడ్డి పేట శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)

- పోటెత్తిన జనసేన, టీడీపి, బీజేపీ శ్రేణులు



**కాకినాడ రూరల్,మే 4 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో టీడీపి అధినేత చంద్రబాబు నిర్వహించిన రోడ్ షో, ప్రజాగళం సభకు ప్రజలు పోటెత్తారు. తొలుత హెలిపాడ్ ద్వారా కాకినాడ రూరల్ నియోజకవర్గం తూరంగి గ్రామానికి 6.10 నిమిషాలకు చంద్రబాబు నాయుడు చేరుకొన్నారు. చంద్రబాబుకు కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ఘన స్వాగతం పలికగా, అక్కడ నుండి జనసేన,టిడిపి, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు కూటమి అభ్యర్థి పంతం నానాజీ, కాకినాడ టిడిపి అభ్యర్థి వనమాడి కొండబాబు నేతృత్వంలో తూరంగి నుంచి అన్నమ్మ ఘాటీ మీదుగా కాకినాడ సంత చెరువు సభా స్థలానికి రోడ్ షో ప్రాంతాలు అన్ని జనసంద్రంగా మారింది. చంద్రబాబు వాహనంలో నిల్చొని ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందు సాగారు. డీజే డప్పులు, బాణ సంచి మోతాలు, యువత, అభిమానుల కేరింతలతో రోడ్ షో అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు కూటమి ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ టిడిపి కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, టిడిపి నాయకులు పెంకే శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, డా.చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన వసంత

- భగభగ మండుతున్న ఎండలో సైతం ప్రచారం చేస్తున్న కృష్ణ ప్రసాద్





**జి.కొండూరు,మే 4 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. భగభగ మండుతున్న ఎండలో సైతం చెమటలు కారుతున్న లెక్క చేయక ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. శనివారం ఉదయం మండలం లోని చెవుటూరు,వెంకటాపురం,గుర్రాజు పాలెం గ్రామాలలో వసంత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాల లో మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.మరోవైపు వసంత గెలుపే ధ్యేయంగా ఆయన కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు.

## కుంటముక్కలలో వసంత కు అపూర్వ ఆదరణ

- ఘన స్వాగతం పలికిన టీడీపీ, జనసేన శ్రేణులు
- బైక్ లతో యువత,ట్రాక్టర్ల తో రైతు సోదరులు ఘన స్వాగతం



**జి.కొండూరు,మే 4 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ కు టీడీపీ, జనసేన శ్రేణుల నుంచి అపూర్వ ఆదరణ లభించింది.శనివారం సాయంత్రం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేసిన వసంతకు మహిళలు ఆత్మీయ స్వాగతం పలికారు.బైక్ లతో యువత,ట్రాక్టర్ల తో రైతు సోదరులు కుంటముక్కల క్రాస్ రోడ్డు నుంచి గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాగానే చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రైతులకు సాగునీటి సమస్య తీర్చడం జరుగుతుందని తెలిపారు. రాజధాని అమరావతి ఇక్కడే ఉంటుందని, ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, నాసిరకం మద్యం బ్యాన్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 13 న ఎన్నికల పోలింగ్ జరగనుందని, ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న వసంత వెంకట కృష్ణ ప్రసాదు అనే నాకు ఈవియం లో 4 వ నెంబర్ లో నోక్కి సైకిల్ గుర్తు పై మీ ఓటు వేయాలని ప్రజలను కోరారు. యంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ కి ఈవియం లో 1 వ నంబర్ పై నోక్కి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ)బిజెపి, జనసేన, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్ లక్ష్యం

- రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ,మే 4 (వార్తాప్రభ) :** ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 63 వ డివిజన్ ఉడాకాలనీలో ఎన్నికల ప్రచార అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడి ఆరోగ్య అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటికీ వైద్యాధికారులను పంపించి వైద్య సేవలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రూ.16,852 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలు, వివిధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంతోపాటు నాడు%-%నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేసినట్లు వెల్లడించారు. కనుకనే నీతిఆయోగ్ విడుదల చేస్తున్న ఆరోగ్య సూచీల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పారు. అలాగే ప్రజలకు డిజిటల్ వైద్యసేవల కల్పనలో., రాష్ట్రంలోని పౌరులకు టెలి మెడిసిన్ సేవల కల్పనలోనూ ఏపీ తొలి స్థానంలో నిలుస్తున్నట్లు తెలిపారు. వైద్యం కోసం ఏ పేదవాడు అప్పులపాలు కాకూడదనే తాపత్రయంతో గతంలో ఎన్నడూ లేనంతగా ఉచిత వైద్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ సీఎం జగన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3,257 సేవలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురాగా.. అప్పటివరకు కేవలం 748 ఆస్పత్రులకు మాత్రమే పరిమితమైన ఆరోగ్యశ్రీ సేవలను 2,513 ఆస్పత్రులకు విస్తరించడం జరిగిందన్నారు. అలాగే విజయ-వాడ నగరంలో 29 ఆస్పత్రులలో ప్రస్తుతం పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్య ఆసరా కింద రోగులకు ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు.

**పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతిస్తూ..** సెంట్రల్లోని 1,69,376 కుటుంబాలకుగానూ.. 74,585 కుటుంబాలకు ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నట్లు మల్లాది విష్ణు చెప్పారు. వీరందరికీ గత ఐదేళ్లలో రూ. 170 కోట్ల విలువైన వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా.. 4 నూతన అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించుకున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. రూ. 1.05 కోట్లతో అయోధ్యనగర్లో., రూ. 1.65 కోట్లతో ఇందిరానాయక్ నగర్, రూ. 1.20 కోట్లతో దేవీనగర్., మరో రూ. కోటి నిధులతో వాంబేకాలనీలో యూపీహెచ్సీలను ప్రారంభించుకున్నట్లు చెప్పారు. వీటిలో 60 రకాల టెస్టులతో పాటు 172 రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. హృద్రోగులకు అత్యవసర సమయంలో సేవలందించేందుకు గానూ జీజీహెచ్ లో రూ. 45 వేలు ఖరీదు చేసే స్టెమీ ఇంజక్షన్లను సైతం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నియోజకవర్గంలో 52,519 మంది సద్వినియోగపరచుకున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు.

**అభాగ్యులకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి..** నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా భరోసా కల్పిస్తోందని మల్లాది విష్ణు అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాది కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సెంట్రల్లో ఇప్పటివరకు 2,243 మందికి రూ. 12 కోట్ల ఒక లక్షా 46 వేల 91 రూపాయలకు సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. 211 మందికి రూ. 3 కోట్ల 41 లక్షల 56 వేల 720 రూపాయలకు సంబంధించి ఎల్ఓసి పత్రాలను అందించినట్లు చెప్పారు. మొత్తంగా రూ. 15 కోట్ల 77 లక్షల 87 వేల 811 లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. అలాగే ప్రమాదాలు, విపత్తుల సమయంలో బాధిత కుటుంబాలను మానవీయ కోణంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆదుకుంటోందని మల్లాది విష్ణు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నందమూరి నగర్ కు చెందిన చుండూరు వెంకటేశ్వరరావు(44) కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందజేసినట్లు చెప్పారు. సూర్యలంక బీచ్ లో సముద్ర స్నానానికి వెళ్లి చనిపోయిన ఆరుగురు యువకుల కుటుంబాలకు సైతం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఒక్కో కుటుంబానికి రూ. 3 లక్షల చొప్పున రూ. 18 లక్షల విలువైన చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. 58వ డివిజన్ కు చెందిన తోట పవన్ కళ్యాణ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు మద్రాస్ నగరంలో సముద్రంలో మునిగి చనిపోతే.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే రూ. 5 లక్షల ఆర్థిక సాయం కుటుంబానికి అందేలా చూడటం జరిగిందన్నారు. అలాగే విధులు నిర్వహిస్తూ ఎలక్ట్రిక్ షాక్ కు గురై మృతి చెందిన పఠాన్ అయూబ్ ఖాన్, మద్దాలి సాయి లోకేష్ కుటుంబాలకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ ఏపీసీపీడీసీఎల్ తో మాట్లాడి రూ. 5 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేయించినట్లు తెలియజేశారు. పేదలు, అభాగ్యులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పునరుద్ఘాటించారు. అటువంటి ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలందరూ నిండు మనస్సుతో ఆశీం-ర్వదించాలని కోరారు. ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా పిలుపునిచ్చారు.

